## విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను..
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

## టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 03-07-2025 | సంపుటి : 11 | సంచిక : 155 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# కుప్పం రూపు రేఖలు మార్చేందుకు అద్భుతమైన ప్రణాళికలు







చిత్తూరు, జులై 02: బ్రాండ్ కుప్పం ఎస్టాబ్లిష్ చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గతంలో బ్రాండ్ కుప్పం అనేది లేదన్నారు. కానీ ప్రస్తుతం ఆ దిశగా కుప్పంలో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామని స్పష్టం చేశారు. బుధవారం కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం కుప్పంలో ప్రజావేదిక పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్ట్ అంటేనే అభివృద్ధన్నారు. కుప్పంలో ఎయిర్‌పోర్ట్ రాబోతోందని తెలిపారు.రూ. 850 కోట్లతో కుప్పం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తామని చెప్పారు. అయితే ఈ ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇవ్వవద్దని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్నారు. ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇచ్చిన వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తామని స్పష్టం చేశారు. రాజధాని అమరావతికి భూములిచ్చారని.. వారందరికి ప్యాకేజీ ఇచ్చామని గుర్తు చేశారు.కుప్పంలో ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్ ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ పెట్టుకునేంత వరకు తాను.. మీ వెంట పడతానని పేర్కొన్నారు. ఇళ్లపై రూఫ్ టాప్ ద్వారా మనమే సొంతంగా విద్యుత్ తయారు చేసుకోవచ్చునని ప్రజలకు ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బీసీలకు రాయితీ కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సూర్య ఘర్ పథకాన్ని పూర్తిగా వినియోగించుకుంటే కరెంటు కోతల పరిస్థితి ఉండదని.. అలాగే విద్యుత్ ఛార్జీలు కట్టే పరిస్థితి కూడా ఉండదన్నారు.కుప్పంలో ఏసీల అవసరం ఉండదు కానీ.. అవసరమైతే ఏసీలకు సోలార్ విద్యుత్ పెట్టుకో వచ్చునని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఇళ్లకే కాదు వ్యవసాయానికి సైతం సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగించుకోవచ్చునని.. కేంద్ర ప్రభుత్వ పథకం కింద మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగిస్తామని వివరించారు.ఇక కుప్పం రైల్వేస్టేషన్ ఆధునీకరిస్తామన్నారు. చెన్నై, బెంగళూరు వెళ్లే వారికి ఇది మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. పలమనేరు నుంచి కృష్ణగిరి వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మిస్తున్నామని తెలిపారు. కుప్పం నుంచి హోసూర్ వరకూ మరో సమాంతర రహదారి నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. కృష్ణగిరి, బెంగళూరు, కోలార్, చెన్నైలకూ మధ్య కేంద్రంగా కుప్పం మారబోతుందని వివరించారు. కుప్పంలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరగబోతోందన్నారు. కుప్పం రూపురేఖలు మార్చేందుకు ఒక అద్భుతమైన ప్రణాళిక తయారు చేశామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.గత వైసీపీ ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని వికాసం వైపుగా నడుపుతున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చానని వివరించారు. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తామని స్పష్టం చేశారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రినీవా పనులు పూర్తి చేస్తున్నామన్నారు. కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్ల తీసుకు వస్తామని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తామన్నారు. అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుందని తెలిపారు. అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన..? అని ప్రశ్నించారు. అప్పు తెచ్చి అభివృద్ధి చేసి.. దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు.తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యాక్రమాలను సమానంగా చేస్తున్నామని వివరించారు. వచ్చిన ఆదాయం పేద వారికి కేటాయించాలి.. అలాగే అదే సమయంలో అభివృద్ధి కూడా చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఈ సారి జరిగిన విధ్వంసాన్ని తలచుకుంటేనే భయం వేస్తోందన్నారు. రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. దీంతో అసలూ, వడ్డీలు కలిపి కట్టాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ పడకేసేలా గత ప్రభుత్వం చేసిందని చెప్పారు.కేంద్రం ఇచ్చిన డబ్బుల్ని కూడా వేరే వాటికి ఖర్చు పెట్టేసి వివిధ పథకాలను అస్తవ్యస్తం చేసిందంటూ గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రజల్ని కష్ట పెట్టకూడదన్న లక్ష్యంతోనే సంక్షేమ కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఓ చర్మకారుడిని పలకరించి, డప్పు కళాకారులకిచ్చే పెన్షన్ ఇచ్చాను.. ఇది నాకు చాలా ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఏ రాష్ట్రమూ ఏపీలో ఇస్తున్నంత పెన్షన్ ఇవ్వడం లేదన్నారు.కుప్పం పక్కనే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలున్నాయని.. అక్కడా ఇలా పెన్షన్లు ఇవ్వడం లేదని గుర్తు చేశారు. దివ్యాంగులకు 12 రెట్ల మేర పెంచి పెన్షన్ ఇస్తున్నామన్నారు. కిడ్నీ తదితర వ్యాధిగ్రస్తులకు సైతం తమ ప్రభుత్వం సాయం చేస్తోందని వివరించారు. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు ఇస్తున్నామని పేర్కొన్నారు. మీ ఇంటికి పెద్ద కొడుకు తరహాలో సేవ చేస్తున్నానన్నారు.

# ఎపి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జగన్

## ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో మంత్రి నిమ్మల



భీమవరం,జులై2: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఏపీ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పుల పాల్జేశారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా.. జగన్ ఐదేళ్ల పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో విస్తృతమైన సంక్షేమ అజెండాను ప్రకటించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో రెండు పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు మంత్రి నిమ్మల రామానాయుడు ఈ రెండు పథకాల గురించి కీలక ప్రకటన చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుంచి అమల్లోకి తీసుకువస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. అలాగే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. పాలకొల్లు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై వివరిస్తున్నామని చెప్పుకొచ్చారు. తమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూసిన ప్రజలు తమది మంచి ప్రభుత్వమని చెబుతున్నారని పేర్కొన్నారు. పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పీ4ను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి నిమ్మల రామానాయుడు. కూటమి పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే ప్రతి ఇంటికి సంక్షేమాన్ని, ప్రగతిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు.

# జైలునుంచి విడుదలయిన వంశీ

## బెయిల్ రద్దు చేయాలని సుప్రీంలో పిటిషన్

## ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన సుప్రం

విజయవాడ,జులై 2 మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ విడుదలయ్యారు. బుధవారం విజయవాడ జైలు నుంచి వంశీ విడుదల అయ్యారు. నకిలీ ఇళ్లపట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.



దీంతో మధ్యాహ్నం వంశీ బెయిల్ ఆర్డర్ కాపీలతో విజయవాడ సబ్ జైలుకు ఆయన తరపు న్యాయవాదులు చేరుకున్నారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నాని, తలశిల రఘురామ్ కూడా సబ్ జైలు దగ్గరకు వచ్చారు. జైలు అధికారులకు వంశీ న్యాయవాదులు బెయిల్ ఆర్డర్ కాపీలను సమర్పించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే జైలు నుంచి బయటకు వచ్చారు. కాగా.. వివిధ కేసుల్లో దాదాపు 137 రోజులుగా వంశీ జైలులో ఉన్న విషయం తెలిసిందే. కాగా.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నకిలీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారంటూ వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ బెయిల్ కోసం నూజివీడు కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు వారాలముగియగా.. మంగళవారం వంశీకి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే వంశీపై ఉన్న రెండు కేసుల్లో కూడా గత నెలలోనే ఆయనకు బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా నకిలీ ఇళ్లపట్టాల కేసులో బెయిల్ రావడంతో ఈరోజు వంశీ జైలు నుంచి విడుదలయ్యారు.మరోవైపు అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణకు వచ్చింది.

# బెంగళూరు నుంచి కుప్పంకు బయలుదేరిన సీఎం చంద్రబాబు



చిత్తూరు, జులై 2: జిల్లాలో పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెంగళూరు నుంచి బయలుదేరారు. రెండు రోజుల పాటు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో సీఎం పర్యటించనున్నారు. ఇందులో భాగంగా కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ముఖ్యమంత్రి. అలాగే కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయనున్నారు. 1000 మంది దీపం పథకం లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లను సీఎం చంద్రబాబు ఇవ్వనున్నారు. ఆపై శాంతిపురం మండలం తుంశీలోని ఏపీ మోడల్ స్కూల్ వద్ద బహిరంగ సభకు హాజరవుతారు. బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు.కుప్పం నియోజకవర్గం అభివృద్ధి, నైపుణ్య శిక్షణకు సంబంధించి నాలుగు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. కుప్పంలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి రూ.1617 కోట్ల విలువైన పెట్టుడులపై ఒప్పందాలు జరుగనున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలిస్తారు సీఎం. బహిరంగ సభ అనంతరం తిమ్మరాజుపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నారు.

# బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

## అసెంబ్లీలో మేం చర్చకు సిద్దం..మీరు సిద్దమా

## సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్



హైదరాబాద్,జులై2: బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అనా ్యయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లు ందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్ట్‌లను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే..ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు.÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు.

# సంచలన విషయాలు వెల్లడించిన ఈడీ



న్యూఢిల్లీ, జులై 02: నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోనియా, రాహుల్ గాంధీలకు సంబంధమున్న అసోసియేటెడ్ జనరల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నకిలీ లావాదేవీలు జరిపారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపించింది. బుధవారం న్యూఢిల్లీ కోర్టులో ఈడీ తరపు న్యాయవాది అదనపు సోలిసిటర్ జనరల్ వి. రాజు తన వాదనలు వినిపించారు. చాలా ఏళ్లుగా వీరు మోసపూరితంగా ఇలా అద్దె చెల్లించారన్నారు.అందుకు సంబంధించిన రశీదులను వీరు తయారు చేశారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతల సూచనల మేరకే ఈ నగదును వీరు ఇలా ఏజేఎల్‌కు బదిలీ చేశారని కోర్టుకు విన్నవించారు. ఇదే తరహాలో.. అంటే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల సూచనల మేరకు అడ్వర్టైజ్‌మెంట్ నిధులు సైతం దారి మళ్లించారని వివరించారు. ఇటువంటి మోసపూరిత మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం నేరమని ఈడీ తరఫు న్యాయవాది ఈ సందర్భంగా కోర్టుకు స్పష్టం చేశారు.ఇక ఈ కేసులో దాతలను సైతం ఈడీ ఇప్పటికే ప్రశ్నించిందని గుర్తు చేశారు. అలాగే సీనియర్ నేతలను సైతం విచారించిందని చెప్పారు. అలాగే షేర్ల బదిలీపై ప్రశ్నించాల్సి ఉందన్నారు. సుమన్ దుబే షేర్లను సోనియా గాంధీకి, ఆస్కార్ ఫెర్నాండేజ్ షేర్లను రాహుల్ గాంధీకి బదిలీ చేశారన్నారు. కానీ ఆ తర్వాత ఈ షేర్లను ఆస్కార్ ఫెర్నాండెజ్‌కు తిరిగి బదిలీ చేశారని సోదాహరణగా కోర్టుకు ఆయన వివరించారు. ఇవన్నీ నకిలీ లావాదేవీలని న్యాయవాది వి రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సంపాదకీయం

గురువారం 03-07-2025

## ఆర్థిక గతిని మార్చేసిన జీఎస్టీ

వస్తు, సేవల పన్ను భారత దేశపు పన్ను సంస్కరణల చరిత్రలో ఒక విప్లవాత్మక మలుపు. ఎనిమిదేళ్ల తరువాత 2025లో జీఎస్టీ విధానం దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన పన్ను సంస్కరణల్లో ఒకటిగా నిలుస్తోందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించడం, పారదర్శకతను పెంచడం, వృద్ధిని పెంపొందించేందుకు విలువ ఆధారిత పన్నులు(వ్యాట్) స్థానంలో జీఎస్టీని ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అప్పటి నుంచి నేటి వరకు జీఎస్టీ సాధించిన కొన్ని విజయాల గురించి తెలుసుకుందాం. ఒకే దేశం, ఒకే పన్ను. జీఎస్టీ అమలు ద్వారా 17 వేర్వేరు పన్నులు, 13 సెస్‌లను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు. దాంతో గతంలో రాష్ట్రాల్లో ఉన్న పరోక్ష పన్నుల భారం తొలగిపోయింది. ఈ సమన్వయం ఒక ఉమ్మడి జాతీయ విధానాన్ని సృష్టించింది. లాజిస్టిక్స్ ఖర్చులను గణనీయంగా తగ్గించింది. రాష్ట్రాల మధ్య వాణిజ్యాన్ని సులభతరం చేసింది. ప్రతి సంవత్సరం జులై మొదటి తేదీని వస్తు సేవల పన్ను దినోత్సవంగా దేశంలో పాటిస్తున్నారు. ఇది కేవలం ఒక పన్ను విధానం ఆవిర్భావ దినోత్సవం మాత్రమే కాదు, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఓ సుస్థిర మార్గాన్ని ఏర్పరిచిన ఘట్టం. దేశవ్యాప్తంగా పన్నుల పరంగా అనేక వొడిదుడుకుల మధ్య జరుగుతున్న గందరగోళానికి ముగింపు పలికిన మలుపు. వస్తు సేవల పన్ను అమలుకు దారితీసిన అవసరాలు ఎన్నో. కొంతకాలం క్రితమే మన దేశంలో విక్రయపు పన్ను, ఎక్సైజ్ సుంకం, సేవలపై పన్ను, రాష్ట్రాల మధ్య వ్యాపార లావాదేవీలపై వేర్వేరు పన్నులు, ప్రవేశపు పన్ను వంటి అనేక రకాల పన్నులు అమలులో ఉండేవి. రాష్ట్రానికి ఒక విధానం, మరో రాష్ట్రానికి మరో విధానంతో వ్యాపార రంగం సంక్లిష్టతలతో కొట్టుమిట్టాడేది. దేశ వ్యాప్తంగా సమగ్ర వ్యాపార వాతావరణం ఏర్పడలేకపోయింది. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా ఒకే విధమైన పన్ను విధానాన్ని రూపొందించారు. దీని ఫలితంగా దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలులోకి వచ్చింది. దీనివల్ల పన్నుల వ్యవస్థ సరళతరం అయింది. వ్యాపారులు పన్నుల వివరాలు సమర్పించడంలో నూతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించటం ప్రారంభించారు. ఈ పన్ను విధానం మూడు భాగాలుగా విభజించబడింది. తయారీదారునుండి తుది వినియోగదారుని వరకు ప్రతి దశలో విధించబడే పన్నును తక్షణమే ముందుగానే చెల్లించిన పన్నుతో సమన్వయం చేసుకునే అవకాశం కల్పించబడింది. దాని వల్ల ఒకే వస్తువుపై పన్ను మీద పన్ను విధించే పరిస్థితి లేకుండాపోయింది. ఈ విధానంలో కేంద్రానికి ఒక భాగం, రాష్ట్రానికి మరో భాగం లభించేలా పన్ను వసూలు జరుగుతుంది. అంతర్రాష్ట్ర వ్యాపార లావాదేవీలపై ప్రత్యేకంగా మరో విధానంలో వసూలు జరుగుతుంది. దీనివల్ల రాష్ట్రాల మధ్య వస్తువుల రవాణా సులభతరమైంది. వాణిజ్యానికి ఆటంకాలు తొలగిపోయాయి. ప్రస్తుతం ఈ పన్ను విధానం నాలుగు ప్రధాన శ్రేణులుగా విభజించ బడింది. అవసరమైన నిత్యావసర వస్తువులకు తక్కువ శాతం, విలాస వస్తువులకు ఎక్కువ శాతం విధించబడుతున్నాయి. దీనివల్ల సామాన్యులపై భారం తగ్గించబడి, విలాస వస్తువుల వినియోగంపై నియంత్రణ సాధించబడుతోంది. ఈ పన్ను విధానం ప్రారంభం తరువాత ప్రభుత్వ ఆదాయ వనరులు గణనీయంగా పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పన్ను ద్వారా వచ్చిన ఆదాయం 22.08 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఉండటం గమనించదగినది. ఇది పాలనా సామర్థ్యాన్ని సూచించడమే కాదు, పన్ను చెల్లింపులో పారదర్శకతను, ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. అయితే, దీనిలో కొన్ని సవాళ్లు ఇప్పటికీ ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వ్యాపారులు ఈ పద్ధతిలో పూర్తిగా స్థిరపడలేకపోతున్నారు. పన్ను వేదికపై సాంకేతిక సమస్యలు, ఖాతాల సర్దుబాటు లోపాలు, ఎంటరైన పన్ను మొత్తాన్ని తిరిగి వాడుకునే అవకాశాలపై చిక్కులు, తరచూ మారే నిబంధనలు వీటన్నీ వ్యవస్థపై కొంత అస్పష్టత కలిగిస్తున్నాయి. వస్తు సేవల పన్ను దినోత్సవం అనేది ఈ విధానంపై ప్రజలలో అవగాహన పెంపు, ప్రయోజనాలపై చర్చలు, విధాన బలాలపై మద్దతు, లోపాలపై పరిష్కారాలకు మార్గదర్శనం చేసే సందర్భంగా పరిగణించాలి. కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్రాలు, పరిశ్రమల సంఘాలు, వాణిజ్య మండలాలు ఈ దినాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, వర్క్‌షాపులు నిర్వహించడం ప్రాశస్త్యం. ఈ విధానం ద్వారా దేశీయ పెట్టుబడులే కాకుండా, విదేశీ పెట్టుబడులకు కూడా అనుకూల వాతావరణం ఏర్పడింది. వ్యాపారానికి అనువైన విధానంగా దీన్ని అంతర్జాతీయంగా గుర్తిస్తున్నారు. మొత్తంగా ఇది కేవలం పన్ను విధానం కాదని, దేశఆర్థిక సమీకరణకు ఒక నూతన దిశనిచ్చిన మార్గదర్శకంగా నిలుస్తున్నది. పన్ను చెల్లింపు దారులు, వ్యాపారులు, పాలకులు, ప్రజలందరూ ఈ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చుకోవాలన్న సంకల్పంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పన్నుల వ్యవస్థను నడిపించేలా జీఎస్టీ కౌన్సిల్ ఇప్పటి వరకు 55కి పైగా సమావేశాలు నిర్వహించింది. ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవడానికి ఈ వేదిక సహకారాన్ని పెంపొందించడమే కాకుండా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక అవసరాలను తీర్చేలా వీలు కల్పించింది. జీఎస్టీ పన్ను వ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చినప్పటికీ రేట్ల సరళీకరణ, కాంప్లయన్స్ లోపాలను పరిష్కరించడం, సదుపాయాలను మెరుగుపరచడం వంటి సవాళ్లు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ, ఈ వ్యవస్థ మరింత సమర్థవంతమైన, ఏకీకృత, పారదర్శక పన్ను విధానానికి పునాది వేస్తుంది

## భక్తుల సేవలకు ఆటంకం కల్గిస్తే చర్యలు తప్పవు - టిటిడి

### టిటిడితో సంబంధంలేని బయట వ్యక్తులు సేవలకు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ చర్యలు

ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు టిటిడి సంసిద్ధం



తిరుపతి(విజయ సారథి):శ్రీవారి భక్తులకు సేవలు అందించే కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులను బహిష్కరించి నిరసనలకు దిగితే చర్యలు తప్పవని టిటిడి పేర్కొంది. కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ న్యాయమైన కోరికలను సదరు శాఖాధిపతులతో చర్చించి పరిష్కరించుకోవాలని కోరింది. న్యాయమైన కోర్కెలను తీర్చడానికి యాజమాన్యం సదా సంసిద్ధంగా ఉందని పేర్కొంది. పారిశుద్ధ్యం, ఆరోగ్యం తదితర శాఖలలో సంబంధిత కాంట్రాక్ట్ ఉద్యోగులు విశేషంగా సేవలు అందిస్తున్నారని, భక్తులకు ఇబ్బందులకు గురిచేసే చర్యలు తీసుకోవద్దని కోరింది. భక్తుల సేవలకు ఉద్యోగులు ఆటంకం కల్గించే చర్యలను నిషేధించే ముఖ్యమైన సేవల నిర్వహణ చట్టం ( ఎస్మా) టిటిడిలో అమలులో ఉందని, సదరు నిబంధనలను ఉద్యోగులు గుర్తు చేసుకోవాలని టిటిడి పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న ఆధ్యాత్మిక సంస్థలో విధులను బహిష్కరించడం సరికాదని సూచించింది. నిబంధనలను ఉల్లంఘించి సమ్మెబాట పడితే ఎస్మా చట్టాన్ని అమలు చేస్తామన్నారు. ఎస్.ఎల్.ఎస్.ఎం.పీ.సీ సంస్థతోపాటు కాంట్రాక్ట్, పలు సొసైటీలలో ఉద్యోగులు పనిచేస్తున్నారని, సదరు ఉద్యోగులు విధులను బహిష్కరిస్తే ఎస్మా చట్టం ప్రకారం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గతంలో టిటిడిలో విధులను బహిష్కరణ చేసినా మానవతా దృక్పథంతో తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగింది. ఈసారి విధుల నుండి తొలగించాక విధులను బహిష్కరించిన వారిని ఎలాంటి పరిస్థితుల్లో తిరిగి చేర్చుకోరని టిటిడి తెలిపింది. టిటిడిలో భక్తులకు సేవలు అందించే ఉద్యోగులు ధర్నాలు చేయడం, నిరసన నోటీసులు ఇవ్వడం, ఊరేగింపులు చేయడం చట్టప్రకారం నిషేధం. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా, ఉద్యోగుల విధులకు టిటిడితో సంబంధం లేని బయట వ్యక్తులు ఆటంకం కల్గిస్తే చట్టపరమైన క్రిమినల్ చర్యలకు వెనుకాడమని హెచ్చరించింది. రోగుల వైద్య సేవలను బహిష్కరిస్తే చర్యలు తప్పవు- స్విమ్స్ డైరెక్టర్ శ్రీ ఆర్వీ కుమార్‌స్విమ్స్ లో విధులు నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ లోని కాంట్రాక్ట్ ఉద్యోగులు గత కొంత కాలంగా పలు రకాల కోరికలను కోరుతూ విధులను బహిష్కరించేందుకు సిద్ధపడుతున్నారని , టిటిడి యాజమాన్యం చాలా సామరస్యంగా పరిష్కరించాలని ఉందన్నారు. సదరు ఉద్యోగులు సంబంధిత శాఖాధిపతులతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. స్విమ్స్ లో ఎస్మా చట్టం అమలులో ఉన్నందున సమ్మె నోటిస్ ఇవ్వడం చట్టవిరుద్ధమన్నారు. వైద్య సేవలకు ఆటంకం కల్గిస్తే విధుల నుండి తొలగించే నిబంధన ఉందని, తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. విధులను బహిష్కరించి సమ్మెకు దిగితే ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. స్విమ్స్ తో సంబంధం లేని బయట వ్యక్తుల ప్రమేయంతో నిరసనలకు దిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విధులను బహిష్కరించినందుకుగాను, ఒకసారి ఉద్యోగం తొలగించాక, సదరు ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోరనే విషయాన్ని గమనించాలని స్విమ్స్ డైరెక్టర్ ఉద్యోగులను కోరారు.

## రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

### కాకినాడజిల్లా కలెక్టర్

కాకినాడ(విజయ సారథి):ఈ నెల నాలుగవ తేదీ కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవానికి విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌరవ శ్రీ అబ్దుల్ నజీర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారంకాకినాడ కలెక్టర్ కార్యాలయంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కాకినాడ పర్యటనకు సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తో కలిసి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవాని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నరన్నారు. జూలై 4, శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఆయన జేఎన్టీయూ అతిధి గృహానికి చేరుకుంటారని అక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని జేఎన్టీయూలో మధ్యాహ్నం 3.00 గంటలకు సెమినార్ హాల్లో నిర్వహించే స్నాతకోత్సవ వేడుకలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులకు నిర్దేశించిన విధులను సక్రమంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి లోటుపాట్లు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్ కాకినాడ పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కనీసం ముగ్గురు పిల్లలను కనండి

న్యూయార్క్, జూలై 2, ఎక్స్ వేదికగా ఓ వినియోగదారు చేసిన పోస్టుకు మస్క్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫార్చ్యూన్ నివేదికను ప్రస్తావిస్తూ.. జనాభా స్థిరంగా కొనసాగాలంటే ఒక మహిళకు సగటున 2.1 మంది పిల్లలు సరిపోరని, ఆ సంఖ్య 2.7గా ఉండాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారని ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఈ రేటు 1.66గా ఉండగా, ఇటలీలో 1.29, జపాన్‌లో 1.3గా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. పిల్లలు లేనివారు, లింగ అసమతుల్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ కొత్త సంఖ్యను నిర్ధారించినట్లు తెలిపారు. ఈ పోస్టును రీపోస్ట్ చేసిన మస్క్ "పిల్లలు లేనివారు లేదా ఒక్కరే బిడ్డ ఉన్నవారి లోటును భర్తీ చేయాలంటే, పిల్లలు ఉన్నవారు కచ్చితంగా ముగ్గురిని కనాలి. లేకపోతే జనాభా కుప్పకూలిపోతుంది" అని వ్యాఖ్యానించారు. తన మాటలను ఇప్పుడు నమ్మకపోయినా, 20 ఏళ్లలో నిజం తెలుస్తుందని ఆయన హెచ్చరించారు. జననాల రేటు తగ్గడానికి, గతంలో నాగరికతలు అంతరించిపోవడానికి మధ్య బలమైన సంబంధం ఉందని మస్క్ ఎప్పటినుంచో వాదిస్తున్నారు. పురాతన రోమ్ పతనానికి తక్కువ జననాల రేటే ప్రధాన కారణమని, కానీ చాలా మంది చరిత్రకారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదని ఆయన గతంలో వ్యాఖ్యానించారు. మస్క్‌కు ప్రస్తుతం 14 మంది సంతానం ఉండటం గమనార్హం. మస్క్ ఆందోళనలకు బలం చేకూరుస్తూ ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేట్లు గణనీయంగా తగ్గుతున్నాయని 'ది రియల్ ఫెర్టిలిటీ క్రైసిస్' పేరుతో విడుదలైన 2025 ప్రపంచ జనాభా నివేదికలో వెల్లడించింది. పిల్లల పెంపకం ఖర్చు విపరీతంగా పెరగడం, సరైన భాగస్వామిని ఎంచుకోవడంలో జాప్యం వంటి కారణాలతో చాలా మంది కోరుకున్నంత మంది పిల్లలను కనలేకపోతున్నారని పేర్కొంది. ఈ నివేదికలో భారత్‌కు సంబంధించిన ఆందోళనకరమైన విషయాలు కూడా ఉన్నాయి. భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 1.9కి పడిపోయిందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే తక్కువని యూఎన్ఎఫ్‌పీఏ స్పష్టం చేసింది. ''విద్యావకాశాలు మెరుగుపడటం, పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి రావడం వల్ల 1970లో 5గా ఉన్న సంతానోత్పత్తి రేటు ప్రస్తుతం 2కి తగ్గింది. ఇది గొప్ప ప్రగతే అయినప్పటికీ, తగ్గుతున్న రేటు భవిష్యత్తులో సవాళ్లను విసరనుందని యూఎన్ఎఫ్‌పీఏ ఇండియా ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నార్ తెలిపారు

## రామచంద్రరావుకు అంత వీజీయే కాదు...



హైదరాబాద్, జూలై 2, తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికలు ఎట్టకేలకు నిర్వహించారు. కొత్త సారథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్.రామచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు మంగళవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, సీనియర్ నాయకులు రామచందర్‌రావును అభినందించారు. శుభాకాంక్షలు తెలిపారు. బీసీ నినాదం వేళ.. ఓసీ నేత తెలంగాణ సారథి కావడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. మరోవైపు కొత్త సారథికి పార్టీలో సరికొత్త సవాళ్లు ఎదురుకాబోతున్నాయి. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎన్. రామచందర్‌రావు ముందు రాజకీయ సవాళ్లు, అవకాశాలతో కూడిన కీలక బాధ్యత ఉంది. రాష్ట్రంలో మూడు నెలల్లో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం సాధించాలన్న బీజేపీ అధిష్టానం ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉంది. పార్టీలోని అసంతృప్తులను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో సంస్థాగత బలోపేతం చేయాల్సి ఉంది.ఎవరు అనువన్నా.. కాదనా?న.. బండి సంజయ్ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక పార్టీకి గణనీయమైన మైలేజీ వచ్చింది. గణనీయమైన పురోగతి సాధించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 1 సీటు సాధించిన బీజేపీ, 2023లో 8 అసెంబ్లీ సీట్లు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లతో 35.08% ఓటు షేర్‌ను సాధించింది. ఈ విజయాలను స్థానిక సంస్థల ఎన్నికలైన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించడం రామచందర్‌రావు ముందున్న తొలి సవాలు. ఈ ఎన్నికలు పార్టీ క్షేత్రస్థాయి బలానికి పరీక్ష. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ సందేశాన్ని విస్తృతంగా చేరవేయడం కీలకం. వచ్చే ఏడాది జరిగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గతానికన్నా బలమైన ప్రదర్శన చేయడం రామచందర్‌రావు ఎదుర్కొనే మరో సవాల్.రామచందర్‌రావు నియామకం పార్టీలో కొంత వివాదానికి దారితీసింది. ముఖ్యంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ వంటి నాయకులు అధ్యక్ష పదవికి ఆశించారు. అయితే రామచందర్‌రావును ఎంపిక చేయడం వెనుక అధిష్ఠానం ఆలోచన అతని అనుభవం, ఆర్ఎస్ఎస్‌తో సన్నిహిత సంబంధాలు, వివాదరహిత ఇమేజ్ కీలకంగా ఉన్నాయి. అయితే, రామచందర్‌రావుకు ఇప్పుడు అసంతృప్త నాయకులను కలుపుకొని, వివిధవర్గాల మధ్య సమతుల్యత సాధించడం అతిపెద్ద సవాల్. రాజాసింగ్ వంటి నాయకుల అసంతృప్తిని తగ్గించడం, ఈటల రాజేందర్ వంటి బీఆర్ఎస్ నుంచి వచ్చిన సీనియర్ నాయకులను సమర్థవంతంగా వినియోగించుకోవడం నాయకత్వ నైపుణ్యానికి ఓ పరీక్ష.రామచందర్‌రావు గతంలో సంఘటన పర్వ్ సభ్యత్వ డ్రైవ్‌లో కన్వీనర్‌గా పనిచేసి, తెలంగాణలో బీజేపీ సభ్యత్వాన్ని 12 లక్షల నుంచి 40 లక్షలకు పెంచారు. ఈ అనుభవం ఆయనకు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఉపయోగపడనుంది. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో, గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆధారాన్ని విస్తరించడం, యువత, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఓబీసీ మోర్చా, ఏబీవీపీ వంటి విభాగాల ద్వారా ఆకర్షించడం అవసరం. 2028లో తెలంగాణలో అధికారం సాధించాలన్న బీజేపీ అధిష్టానం లక్ష్యం రామచందర్‌రావుపై ఒత్తిడిని పెంచుతుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ 65 సీట్లతో అధికారంలోకి రాగా, బీఆర్ఎస్ 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఈ రెండు పార్టీలను ఢీకొట్టి, రాష్ట్రంలో మొదటిసారి అధికారంలోకి రావాలంటే, రామచందర్‌రావు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓటు బ్యాంకులను చీల్చే వ్యూహాలను రూపొందించాలి. ఇందుకోసం, స్థానిక నాయకులను బలోపేతం చేయడం, హిందుత్వ ఎజెండాతోపాటు అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలను సమతుల్యం చేయడం అవసరం.తెలంగాణలో వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి పోటీ చేసే అవకాశం ఉందని కొంతమంది రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రామచందర్‌రావు నియామకం వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితిలో కుదిరితే పొత్తు పెట్టుకోవడం.. లేదంటే విపక్షాలను చిత్తు చేయాల్సిన ఎత్తులు వేయాల్సిన బాధ్యత రామచందర్‌రావుపై ఉంది. ఈ సమీకరణాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, స్థానిక స్థాయిలో పార్టీ బలాన్ని పెంచడంపై దృష్టి సారించాలి.

## రాజాసింగ్... అరవింద్...

### కమలంలో ఏం జరుగుతోంది...

హైదరాబాద్, జూలై 2, కమలం పార్టీలో ఒక్కసారిగా ముసలం పుట్టింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించి అధిష్టానం తీసుకున్న నిర్ణయం కలవరం కలిగిస్తున్నది. ఎవరూ ఊహించని విధంగా రామచంద్ర రావుకు అధ్యక్ష పదవి కట్టబెట్టడం పార్టీలో ఒక్కసారిగా అసంతృప్తి నెలకొన్నది. ఇప్పటికే గోషామహల్ శాసనసభ సభ్యుడు రాజాసింగ్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. అంతేకాదు పార్టీ అధిష్టానం తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నుంచి తాను వెళ్లిపోతున్నట్టు.. ఇతర రాజకీయ పార్టీలో చేరేది లేదని స్పష్టం చేశారు. రాజాసింగ్ ఉదంతం మర్చిపోకముందే.. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ మరో బాంబు పేల్చారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో ధర్మపురి అరవింద్ కూడా ఉన్నారు. ఆయన నామినేషన్ కూడా దాఖలు చేసినట్టు తెలుస్తోంది. దీంతో అరవింద్ లేదా ఈటల రాజేందర్ తెలంగాణకు బిజెపి అధ్యక్షుడవుతారని ప్రచారం జరిగింది. కానీ అనూహ్యంగా అధిష్టానం తీసుకున్న నిర్ణయం ఒకసారిగా సంచలనం కలిగించింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావును పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం కార్యకర్తలనే కాదు నాయకులను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. రామచంద్రరావు ఎంపిక విషయంలో తుది వరకు బిజెపి అధిష్టానం గోప్యత పాటించింది. చివరికి మాజీ ఎమ్మెల్సీ ని నామినేషన్ దాఖలు చేయాలని పార్టీ పెద్దలనుంచి ఆదేశాలు రావడంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. ఎప్పుడైతే అధిష్టానం నుంచి ఆ కబురు వచ్చినట్టు తెలిసిందో.. వెంటనే గోషామహల్ ఎమ్మెల్యే స్పందించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా అధిష్టానం రామచంద్రరావును అధ్యక్షుడిగా ఎంపిక చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. వెంటనే తన రాజీనామా లేఖను ప్రస్తుత అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందించారు. ఇదే సమయంలో ఆయన హై కమాండ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.. హై కమాండ్ వైఖరిపై ఆగ్రహంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్టు రాజాసింగ్ వెల్లడించారు.రాజాసింగ్ ఉదంతాన్ని మర్చిపోకముందే నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ సామాజిక మాధ్యమాలలో కీలక ప్రకటన చేశారు.. వ్యక్తిగత కారణాలవల్ల పార్టీలో జరిగే అధికారిక కార్యక్రమాలకు తాను హాజరు కాలేకపోతున్నానని ప్రకటించారు. ధర్మపురి అరవింద్ ఇటీవల తన నియోజకవర్గంలో పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను పిలిచారు. ఆరోజు కార్యక్రమంలో ధర్మపురి అరవింద్ ఉత్సాహంగా ఉన్నారు. మరుసటి రోజు అధ్యక్షుడిగా రామచంద్రరావును అధిష్టానం ఖరారు చేయడంతో ఆయన ఒక్కసారిగా మనస్థాపానికి గురయ్యారు. పార్టీ కార్యాలయానికి కూడా రాలేదని ఆయన అనుచరులు చెబుతున్నారు. రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించిన మరుసటి రోజు అంటే మంగళవారం నాడు తన సామాజిక మాధ్యమాలలో.. వ్యక్తిగత కారణాలవల్ల పార్టీ కార్యక్రమాలకు ఈరోజు హాజరు కాలేకపోతున్నానని ఒక పోస్ట్ చేశారు.రామచంద్రరావును అధ్యక్షుడిగా ఎంపిక చేయడం ధర్మపురి అరవింద్ కు ఇష్టం లేదని తెలుస్తోంది. అధిష్టానం పై ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయలేకపోయినప్పటికీ.. తన ఆగ్రహాన్ని ఇలా పరోక్షంగా వ్యక్తం చేశారని తెలుస్తోంది. పార్టీ అధ్యక్ష పదవిపై అరవింద్ చాలా ఆశలు పెట్టుకున్నారు.

# పరిశ్రమలు మృత్యు కూపాలా..

హైదరాబాద్, జూలై 2, పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది. అనేక మందికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. కానీ అదే సమయంలో పరిశ్రమలు మృత్యువుకు మూలంగా మారుతున్నాయి. అనేక పరిశ్రమల్లో ఇటీవల జరుగుతున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆసియాఖండంలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ అయిన పటాన్ చెరు లో కార్మికులు తరచూ ప్రాణాలు కోల్పోతున్నారు. యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో పాటు ప్రభుత్వ అధికారుల ఉదాసీనత వెరసి కార్మికుల ప్రాణాలు గాలిలో కలసిపోతున్నాయి. ఎన్ని ప్రమాద ఘటనలు జరిగినా తూతూ మంత్రంగా విచారణలు జరపడం, రెండు రోజుల తర్వాత మళ్లీ మామూలే.మామూళ్లకు అలవాటుపడిన ప్రభుత్వ అధికారులు చూసీ చూడటనట్లు వ్యవహరించడం వల్లనే ఈ దారుణం చోటు చేసుకుంది పటాన్ చెరులోని పాశమైలారం పారిశ్రామిక వాడలో సియాచీ రసాయన పరిశ్రమలో జరిగిన రియాక్టర్ పేలుడులో 35 మంది కార్మికులు మరణించారు. 36 మంది వరకూ తీవ్రగాయాల పాలయ్యారు. మృతుల సంఖ్య 47 వరకూ చేరుకునే అవకాశముంది. పటాన్ చెరు నియోజకవర్గంలో మొత్తం నాలుగు వేల వరకూ పరిశ్రమలున్నాయి. ఇందులో దాదాపు రెండు వేల వరకూ రసాయన పరిశ్రమలే ఉన్నాయి. వీటిని తనిఖీ చేయాలంటే పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది అవసరం. కానీ అరకొర సిబ్బందితో కార్మికుల రక్షణకు సంబంధించిన చర్యలు ఏమీ తీసుకోవడం లేదు. వేల సంఖ్యలో ఉద్యోగులు పని చేస్తున్నా తనిఖీ చేయడానికి పది మంది కూడా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి... రసాయన పరిశ్రమలో పనిచేయాలంటే అందులో అనుభవం, నిష్ణాతులైన కార్మికులను నియమించుకోవాలి. వారికి శిక్షణ ఇవ్వాలి. కానీ అవేమీ జరగకుండా తక్కువ వేతనానికి వచ్చే ఒడిశా, ఉత్తర్ ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి కార్మికులను తెప్పించుకుని వారిపై సూపర్ వైజర్ ను నియమించి పని కానిచ్చేస్తున్నారు.పటాన్ చెరు, పాశమైలారం, బొల్లారం, జిన్నారం, గుమ్మడిదల ప్రాంతాల్లో అనేక పరిశ్రమలున్నా తనిఖీలు మాత్రం జరగకపోవడంతో యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది. సరైన రక్షణ చర్యలు కూడా తీసుకోవడం లేదు.. పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, కార్మిక శాఖ ఇలా తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు లోపాలను పరిశీలించి పరిశ్రమల యాజమాన్యానికినోటీసలు జారీ చేయాలి. కానీ తనిఖీలు చేయకుండానే పరిశ్రమలకు సర్టిఫికేట్లు ఇచ్చేస్తున్నారు. కేవలం ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేసే అన్ని శాఖల అధికారులు తర్వాత మళ్లీ మామూలు అవుతున్నారు. బాయిలర్లు, రియాక్టర్లు పేలడం సర్వసాధారణంగా మారింది. కెమికల్ ఫ్యాక్టరీలు కావడంతో విషవాయువులు కూడా ప్రమాదకరంగా మారి కార్మికులను బలిగొంటున్నాయి. భద్రతా ప్రమాణాలను పాటించని పరిశ్రమలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే ఈ మృత్యుఘోష మాత్రం ఆగే అవకాశం లేదు.సిగాచీ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య 44 మందికి చేరింది. నలభై మూడు మంది ఆచూకీ కనిపించడం లేదు. నిన్న ఉదయం ప్రారంభమయిన రెస్క్యూ పనులు నిరంతరం కొనసాగుతున్నాయి. భవనం పేలుడు ధాటికి కూలి పోవడంతో శిధిలాల కింద ఎక్కువ మంది ఉంటారని, మరో ఇరవై మంది వరకూ ఉంటారని చెబుతున్నారు. కంపెనీ యాజామాన్యం కూడా నలభై మూడు మంది కార్మికుల జాడ కనిపించడం లేదని తెలిపింది. ఇప్పటి వరకూ మరణించినప్పటికీ ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని చెబుతన్నారు. గల్లంతయిన వారు ఇక జీవించే అవకాశం లేదని అక్కడ రెస్క్యూ పనులు చేపట్టిన అధికారులు చెబుతున్నారు. సిగాచీ ఫస్ట్ షిఫ్ట్ లో రియాక్టర్ పేలడంతో కార్మికులు అందులో చిక్కుకుపోయారు. సహాయకచర్యలు వెంటనే ప్రారంభించినా ఫలితం లేకుండా పోయింది. ప్రమాదం జరిగిన సమయంలో మొత్తం 108 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. 32 మంది వరకూ ప్రస్తుతం ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలోనే 35 మృతదేహాలున్నాయి. వీరంతా బీహార్, ఉత్తర్ ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన వారు అత్యధికంగా ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు తక్కువగానే ఉన్నారు. మృతదేహాలను గుర్తించే పనిలో అధికారులున్నారు. వారి కుటుంబీకులను రప్పించి మృతదేహాలను గుర్తుపట్టే కార్యక్రమాన్ని చేపట్టారు.సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ పదహారుగురు మరణించారు. పేలుడు ధాటికి శరీరంలో ఎనభై శాతం వరకూ గాయాలు కావడంతో చివరకు తుది శ్వాస విడిచారు. మంటలు భారీగా ఎగిసిపడటంతో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరికి భవనాల శిధిలాలు తగిలి గాయాలయ్యాయి. మరికొందరు శిధిలంగా ఉన్న భవనం కింద ఉండవచ్చని భావిస్తున్నారు. ఇంకా శిధిలాల వెలికితీత కార్యక్రమం కొననాగుతుంది. కార్మికులతో పాటు కంపెనీలో పనిచేస్తున్న ఆఫీసర్లు కూడా మరణించారు. సంగారెడ్డిలో మృతుల కుటుంబాల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. తమ వారు కనిపించడం

లేదంటూ కార్మిక కుటుంబాలు వచ్చి అక్కడ పేర్లు నమోదు చేస్తున్నాయి. ఆ నలభై మూడు మంది ఎక్కడన్నది ఇప్పుడు ప్రశ్నగా మారిందిపాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య నలభైకి దాటింది. నలభై మూడు మంది ఆచూకీ కనిపించడం లేదు. అయినా పరిశ్రమ యాజమాన్యం ఇంత వరకూ పరిశ్రమ వద్దకు రాలేదు. ప్రమాదం జరిగి ఇరవై నాలుగు గంటలు గడుస్తున్నా యాజమాన్యం మాత్రం కంపెనీ పరిసర ప్రాంతాల్లోకి రాలేదు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న ఉదయం ప్రమాదం జరిగి నలభై మంది వరకూ మరణించి, నలభై మూడు మంది వరకూ మిస్ అయితే యాజమాన్యం ఎందుకు రాలేదని నిలదీశారు. కార్మికులు ప్రమాదానికి గురై ఇంత విపత్తు సంభవించినప్పటికీ రాకపోవడానికి కారణాలేంటి అని ప్రశ్నించారు. ప్రస్తుతం సిగాచీ పరిశ్రమలోని ఉన్నతాధికారులతో యాజమాన్యం చర్చలు జరుపుతుంది. కార్మికులకు జీవిత బీమా సౌకర్యం ఉందని చెబుతున్నారు. గాయపడి చికిత్స పొందుతున్న వారి వైద్య ఖర్చులన్నీ ఎవరి అనుమతులు లేకుండానే తాము ఖర్చు చేస్తామని అక్కడ పరిశ్రమకు చెందిన అధికారులు చెబుతున్నారు. యాజమాన్యం పత్తా లేకుండా పోవడానికి గల కారణాలపై చర్చ జరుగుతుంది. ఇంత బీభత్సమైన ఘోరమైన ప్రమాదం జరిగినప్పటికీ తప్పించుకు తిరగడం ఏంటని పలువురు కార్మిక కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు వారిపై దాడికి దిగే అవకాశముందని భయపడి ఈ ప్రాంతానికి రాలేదని కుంటి సాకులు చెబుతున్నారు. కానీ ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడంతో పాటు రియాక్టర్ పేలుడువల్లనే జరిగిందా? లేక మరేదైనా కారణమా? అన్నది తేల్చడానికి కూడా యాజమాన్యం ముందుకు రావాలని కార్మిక కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. పరిశ్రమ యాజమాన్యమే ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని ప్రభుత్వం కూడా గట్టిగా చెబుతుంది. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం కూడా పెద్ద స్థాయిలో ఉండేలా చూసేందుకు యాజమాన్యంతో చర్చించాలంటే వారు రాకుంటే ఎలా సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం మాట్లాడాలంటే ఎవరిని సంప్రదించాలి? అని రేవంత్ రెడ్డి సీరియస్ గానే ప్రశ్నించారు. పరిహారంపై ఎవరు డిసైడ్ చేస్తారంటూ నిలదీశారు. మొత్తం మీద ఇంత మంది ప్రాణాలు పోయినా యాజమాన్యం రాకపోవడం పట్ల నిరసన వ్యక్తమవుతుంది.

# గుట్టలో మంత్రి అడ్లూరి ప్రత్యేక పూజలు

యాదాద్రి జూలై 2, ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని బుధవారం వేకువ జామున దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి వెంట ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వున్నారు.

మంత్రికి ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనం చేసారు. కార్యనిర్వాహణాధికారి ఎస్ వెంకట్రావు శ్రీ స్వామి వారి చిత్ర పటం,లడ్డు ప్రసాదం అందజేసారు.

# సింగారెడ్డి స్కూలు హెడ్ మాస్టర్ రిటైర్మెంట్

## ఘనంగా వీడ్కోలు పలికిన విద్యార్థులు, గ్రామస్థులు

ఖమ్మంజూలై 2,ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన హరి శ్రీనివాస్ నేలకొండపల్లిలో సింగారెడ్డి ప్రాథమిక పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా పాఠశాల హెడ్మాస్టర్ గా పనిచేస్తున్నారు. పాఠశాలను అన్ని రంగాల్లో మేటీగా నిలిపి పాఠశాలకు రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. తాను చదివిన పాఠశాలకే ప్రధాన ఉపాధ్యాయుడిగా వచ్చారు. నాటి నుంచి పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు. ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేస్తూ విద్యార్థులతో మమేకమై వారి అభివృద్ధికి తోడ్పాటుఅందించారు.

తమకు నచ్చిన ప్రధాన ఉపాధ్యాయుడు పదవి విరమణ చేపడుతున్న సందర్భంలో ఘనంగా వీడ్కోలు పలకాలని విద్యార్థులు నిర్ణయించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులతో పాటు ఆయన సతీమణి పై పూలు చల్లుతూ, కోలాటం ఆడుతూ, డబ్బుకు వాయిద్యాల మధ్య ఉపాధ్యాయిని ఇంటి నుంచి కిలోమీటర్ దూరం ఉన్న పాఠశాలకు తీసుకువెళ్లారు. స్వయంగా విద్యార్థులే కోలాటం ఆడుతూ స్వాగతం పలుకుతూ పాఠశాల వద్దకు తీసుకువెళ్లి ఘనంగా సన్మానించారు.

# నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం

అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ప్లాస్టిక్ కాలుష్యం యొక్క తీవ్రమైన సమస్యలు భూమి నుండి సముద్ర జీవుల వరకు సహజ పర్యావరణానికి దాని వల్ల కలిగే తీవ్రమైన ముప్పు గురించి అవగాహన పెంచడానికి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ప్లాస్టిక్ సంచులు కుళ్ళిపోవడానికి దాదాపు 100–500 సంవత్సరాలు పడుతుంది కాబట్టి అది పల్లపు ప్రదేశాలలో పారవేయడం వలన భూమి కాలుష్యాన్ని సృష్టిస్తుంది.అది సముద్రాలలో కొట్టుకుపోతే సముద్ర జంతువుకు ప్రమాదకరమని నిరూపించబడింది. ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ సంచుల దుష్ప్రభావాలకు వ్యతిరేకంగా హెచ్చరికలను జారీ చేయడం అత్యవసరం.బ్యాగ్ ఫ్రీ వరల్డ్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డేను స్థాపించింది. ఈ సంస్థ ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని ప్రోత్సహించే అనేక ప్రచారాలను ప్రవేశపెట్టింది, ఇది ప్రపంచంలోని ఇతర ప్రాంతాలను ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డేలో పాల్గొనడానికి ప్రేరేపించింది. జీరో వేస్ట్ యూరప్ సభ్యుడైన రెజెరో, జూలై 3, 2008న మొదటి అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డేను ప్రారంభించారు. 2015లో యూరోపియన్ యూనియన్ కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని తగ్గించడానికి కొన్ని ఆదేశాలను ఆమోదించింది. 2022లో అధికారికంగా సింగిల్ యూజ్, సన్నని ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని నిషేధించిన మొదటి దేశంగా బంగ్లాదేశ్ నిలిచింది. ఆ తర్వాత వెంటనే, భారతదేశంతో సహా అనేక దేశాలు కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాయి.ప్లాస్టిక్ సంచులను వాడటం మానేయండిప్లాస్టిక్‌కు బదులుగా కాగితాన్ని లేదా క్లాత్ సంచులను ఎంచుకోవడం ప్రారంభించండి. లేదా మీరు వస్తువులను తీసుకోవడానికి రిటైలర్ల వద్దకు మీ స్వంత సంచులను తీసుకువెళ్ళండి. కొన్ని దుకాణాలు తమ సొంత సంచులను తెచ్చే కస్టమర్లకు డిస్కౌంట్లు లేదా ఇతర ప్రోత్సాహకాలను కూడా అందిస్తాయి!మీ సొంత బ్యాగ్ తయారు చేసుకోండిఈ రోజుతో కనెక్ట్ అవ్వడానికి మరొక ఎంపిక మీ స్వంత బ్యాగ్‌ను తయారు చేసుకోవడం. మీరు ఆన్‌లైన్‌లో చూస్తే, మీ స్వంత బ్యాగ్‌ను తయారు చేసుకునే సలహాలను సూచనలను అందిస్తాయి. దీని ద్వారా మీరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవడమే కాకుండా, మరెవరికీ లేని ప్రత్యేకమైన బ్యాగ్‌ను కూడా తయారు చేసుకోవచ్చు. మీ శైలి మరియు మీ వ్యక్తిత్వాన్ని ప్రదర్శించడానికి ఇది సరైన మార్గం. మీరు మీరే తయారు చేసుకున్న బ్యాగ్‌ను మీతో తీసుకెళ్లడం పట్ల మీరు గర్వంగా భావిస్తారు.కస్టమర్లను ప్రోత్సహించండిమీకు ఒక దుకాణం ఉంటే, మీ కస్టమర్లు వారి స్వంత పునర్వినియోగ కంటైనర్లను తీసుకురావడానికి ప్రోత్సహించడానికి ప్లాస్టిక్ సంచులను అందించడం మానేయడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించండి.మీరు ఈ రోజున చేయగలిగే కొన్ని పనులు:మీరు ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.. బట్ట సంచులు లేదా ఇతర రీసైకిల్ చేయగల సంచులు ఉపయోగించండి.

# 3 నెలల పాటు సఫారీకి బ్రేక్...

మహబూబ్ నగర్, జూలై 2, ఆలస్యంగా నైనా సరే వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం ఆహ్లాదంగా ఉంది. వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి ప్రకృతి కూడా ఆకుపచ్చ వర్ణాన్ని సంతరించుకుంది. ఇక ఈ సమయంలో కాంక్రీట్ జంగిల్ లాంటి నగరాలను వదిలిపెట్టి.. అడవులను సందర్శిస్తే వచ్చే మజానే వేరు. పైగా నేటి కాలంలో ఆర్థిక స్థిరత్వం పెరిగిన నేపథ్యంలో చాలామంది వీకెండ్స్ లో భిన్నమైన ప్రాంతాలను చూసేందుకు ఇష్టపడుతుంటారు. ఇందులో నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ముందు వరసలో ఉంటుంది. ఈ ప్రాంతం అభయారణ్యం కావడంతో ఇక్కడ జంతువులు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా పులులు కూడా విస్తారంగా ఉంటాయి. ఈ సమయంలో సఫారీ ద్వారా పులులను చూసేందుకు చాలామంది ఇష్టపడుతుంటారు. తమ కెమెరాలలో వ్యాఘ్రాల ఫోటోలను బంధించి సంతోషపడుతుంటారు. అయితే ఇప్పుడు పర్యాటకులు సఫారీ వెళ్లడానికి అవకాశం లేదు.నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ప్రాంతంలో సఫారీ ఎప్పటినుంచో కొనసాగుతోంది. ఈ సఫారీలో పాల్గొనడానికి ఎక్కడెక్కడ నుంచో పర్యాటకులు వస్తుంటారు. అడవి అందాలను వీక్షిస్తూ మైమరచిపోతుంటారు. జింకల హృయలు .. నెమళ్ల నృత్యాలు.. దుప్పుల గెంతులు.. మనుబోతుల గాంభీర్యం.. పులుల వేట తంత్రం అన్నింటిని చూసి ఆనందిస్తుంటారు.. దీనికోసం ఎన్ని ప్రయాసలైనా పడతారు. ఎన్ని ఇబ్బందులు అయినా ఎదుర్కొంటారు. ఎందుకంటే పచ్చటి అడవి మధ్య ఉంటే ఆ మజా వేరే విధంగా ఉంటుంది. పైగా పచ్చని అడవిలో తిరుగుతుంటే ఒత్తిడి మాయమవుతుంది.అయితే నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ప్రాంతంలో మరో మూడు నెలల పాటు సఫారీకి అవకాశం ఉండదు. ఎందుకంటే దట్టమైన నల్లమల్ల అడవిలోకి మనుషులు ప్రవేశించే మార్గాలను జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు అటవీశాఖ అధికారులు నిషేధించారు. ఎందుకంటే ఈ మూడు నెలలను వన్యప్రాణుల సంతాన ఉత్పత్తి కాలంగా అధికారులు చెబుతున్నారు. అందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సఫారీ వల్ల అడవిలోకి వెళ్లి జంతువులను ఇబ్బంది పెట్టడం సరికాదని అధికారులు చెబుతున్నారు..” ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి.. అడవులు దట్టమైన పచ్చని రంగును సంతరించుకున్నాయి. ఇలాంటి క్రమంలో జంతువులు సంతానోత్పత్తికి ఆసక్తిని చూపిస్తుంటాయి. ఇలాంటి సమయంలో జంతువులను ఇబ్బంది పెట్టకూడదు. వాటి ఏకాంతాన్ని భగ్నం చేయకూడదు. అందువల్లే మూడు నెలల పాటు టైగర్ రిజర్వ్ ప్రాంతంలో సఫారిని నిషేధించాం. సెప్టెంబర్ 30 తర్వాత సఫారీ పున: ప్రారంభమవుతుంది. అప్పటిదాకా ఈ నిషేధం కొనసాగుతూనే ఉంటుంది. నల్లమల అడవిలోకి మానవ ప్రవేశ మార్గాలను కూడా పూర్తిగా నిషేధించాం. పొరపాటున ఎవరైనా ప్రవేశిస్తే చర్యలు తీసుకుంటామని” అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం నల్లమల అడవిలో పుల్లల సంఖ్య గతంతో పోల్చి చూస్తే పెరిగింది. ఇక ఇటీవలి కాలంలో ఇతర ప్రాంతాల నుంచి పులులు ఈ ప్రాంతానికి వస్తున్నాయి. ఇక్కడ జింకలు, దుప్పులు విస్తారంగా ఉన్నాయి. ఫలితంగా పులులకు కావలసినంత ఆహారం లభిస్తున్నది. నీటి వనరులు కూడా ఉండడంతో పులులు స్వేచ్ఛగా విహరించగలుగుతున్నాయి. పులుల సంతతిని మరింత పెంచడానికి అటవీశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే వాటి సంతానోత్పత్తికి అనువైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నారు. సఫారీపై మూడు నెలల పాటు నిషేధం విధించడం కూడా ఇందులో భాగమేనని తెలుస్తోంది.

# పూర్ణచంద్ చుట్టూనే కథంతా...

అదిలాబాద్, జూలై 2, పాత్రికేయురాలు స్వేచ్ఛ మరణానికి సంబంధించిన కేసులో రకరకాల విషయాలు వెలుగుచూస్తున్నాయి. స్వేచ్ఛ మరణానికి సంబంధించి ఆమె కూతురు అరణ్య, తండ్రి శంకర్ ఇప్పటికే సంచలన విషయాలు వెల్లడించారు. స్వేచ్ఛ తల్లి శ్రీదేవి కూడా గతంలో తమ కుటుంబంలో చోటు చేసుకున్న విషయాలను కూడా ప్రకటించారు. అవన్నీ కూడా స్వేచ్ఛకు అనుకూలంగా, పూర్ణకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఇవి జరుగుతుండగానే పూర్ణ భార్య స్వప్న ఒక్కసారిగా వెలుగులోకి వచ్చారు. ఆమె కూడా కీలక విషయాలు వెల్లడించారు. స్వప్న వెల్లడించిన విషయాలలో పూర్ణ బాధితుడిగా కనిపిస్తున్నాడు. అరణ్య, శంకర్, శ్రీదేవి, స్వప్న.. ఈ నలుగురు కాకుండా స్వేచ్ఛ అంతరంగిక విషయాలు తెలిసినవారు కొందరు ఉన్నారు. అయితే వారు చెబుతున్న విషయాలు ఇప్పుడు సంచలనంగా మారాయి.స్వేచ్ఛను పెళ్లి చేసుకుంటానని పూర్ణ మాట ఇచ్చాడట. అంతేకాదు ఆమె మీద ఒత్తిడి తీసుకొచ్చి భర్త నుంచి విడాకులు తీసుకునే విధంగా చేశాడట. అతడిని నమ్మిన స్వేచ్ఛ అదేవిధంగా విడాకులు ఇచ్చిందట. విడాకులు ఇచ్చిన తర్వాత పెళ్లి చేసుకోవాలని ప్రతిపాదన తీసుకొస్తే పూర్ణ దాటవేసేవాడట. ఇక ఇటీవల కూడా ఆమె అదే ప్రస్తావన తీసుకొస్తే పెళ్లి చేసుకునేది లేదని స్పష్టంగా చెప్పాడట. తనకు పొలిటికల్ గా సపోర్టు ఉందని.. ఆర్థికంగా తాను బలవంతుడిని చెప్పి స్వేచ్ఛను బెదిరించాడట. దీంతో మనస్థాపానికి గురైన స్వేచ్ఛ ఆత్మహత్యకు పాల్పడిందని తెలుస్తోంది.ఇక పోలీసుల విచారణలో పూర్ణ కీలక విషయాలు వెల్లడించినట్టు తెలుస్తోంది. పూర్ణ ప్రస్తుతం రాజ్యసభ మాజీ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ దగ్గర చేస్తున్నట్టు వెల్లడించాడు. స్వేచ్ఛతో తనకు ఉన్న బంధం గురించి సంతోష్ కుమార్ కు తెలుసని, మిగతా రాజకీయ నాయకులకు కూడా తెలుసని పూర్ణ చెప్పినట్టు తెలుస్తోంది. మరోవైపు పూర్ణచందర్ గడిచిన 15 సంవత్సరాలుగా స్వేచ్ఛతో కలిసి ఉంటున్నాడని పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. పెళ్లి చేసుకుంటానని చెప్పడంతోనే స్వేచ్ఛ తన భర్తకు విడాకులు ఇచ్చిందని సమాచారం. ఆ తర్వాత పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చిన ప్రతి సందర్భంలోనూ పూర్ణ దాటవేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇద్దరు మధ్య విభేదాలు ఏర్పడ్డాయని.. పెళ్లి చేసుకోకుండా తనను సంవత్సరాలకు సంవత్సరాలుగా మోసం చేస్తూ వస్తున్న నేపథ్యంలో స్వేచ్ఛ తీవ్రమైన మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసుల విచారణలో తేలింది.. మరోవైపు స్వేచ్ఛ కూతురు అరణ్యను కూడా పూర్ణ వేధించినట్టు మీడియాలో వార్తలు రావడంతో.. పోలీసులు స్వేచ్ఛ కోతులు స్టేట్మెంట్ కూడా రికార్డ్ చేసుకున్నారు.సరిగ్గా 11 రోజుల క్రితం స్వేచ్ఛ, పూర్ణ అరుణాచలం వెళ్లారు. అక్కడ నుంచి తిరిగి వస్తుండగా స్వేచ్ఛ మరోసారి అతని ఎదుట పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చింది. దీంతో పూర్ణ ఆమెతో వాగ్వాదానికి దిగాడు. అంతేకాదు తన రాజకీయ పలుకుబడి.. ఆర్థికంగా ఉన్న అండదండల వల్ల నన్ను ఏమీ చేయలేవని పూర్ణ స్వేచ్ఛను బెదిరించినట్టు తెలుస్తోంది. దీంతో తనని పెళ్లి చేసుకునే ఉద్దేశం పూర్ణకు లేదని భావించిన స్వేచ్ఛ తీవ్రమైన మనోవేదనకు గురయింది. ఆ తర్వాత మూడు రోజులకే ఆమె తీవ్రమైన ఘాతుకానికి పాల్పడింది. మరోవైపు గడచిన ఎన్నికల్లో పూర్ణచందర్ ఆదిలాబాద్ జిల్లాలోని ఓ నియోజకవర్గం టికెట్ ఆశించినట్టు తెలుస్తోంది.

# కల్తీ, కృత్రిమ కల్లు ...

నిజామాబాద్, జూలై 2, కల్తీ, కృత్రిమ కల్లు తయారీ కోసం వాడే రసాయనాల వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. ప్రకృతి సిద్ధంగా వచ్చే కల్లును కల్తీ చేయడం, కృత్రిమంగా రసాయనాలతో తయారు చేసి విక్రయిస్తున్నారు. కృత్తిమ కళ్ళు విక్రయించడంతో పేద ప్రజల ప్రాణాలు బేజారుగా మారుతున్నాయి.తాటి, ఈత చెట్ల నుంచి కల్లు అంతగా రాని ప్రస్తుతం గ్రామాల్లో కొందరు కృత్రిమ కల్లును విక్రయిస్తున్నా కూలీలు, పేదలు తాగి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. కృత్రిమ, కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే క్లోరల్ హైడ్రేట్, డైజోఫాం వంటి వాటిని పెద్ద ఎత్తున మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి జిల్లాకు తరలించి నిల్వ చేస్తున్నారు. ఈ దందాను అరికట్టాల్సిన ఆబ్కారీ శాఖ చోద్యం చూస్తుందన్న విమర్శలున్నాయి. మత్తు కోసం డైజోఫాం, క్లోరల్ హైడ్రేట్, క్లోరోఫాం, ఆల్ప్రాజోలం, రుచి కోసం శాక్రిన్ కలుపుతున్నారు.మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న కల్లును తాగుతున్న అమాయక కూలీలు, పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ముడుపులు పుచ్చుకుని కిమ్మనడంలేదనే ఆరోపణలున్నాయి. అదేవిధంగా గత రెండు నెలలు క్రితం నస్రుల్లాబాద్ మండలంలో 68 మంది తీవ్ర అస్వస్థకు గురైనప్పటికీ కల్తీకల్లు తయారుచేసిన విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు వెనుకడుగు వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఒకరిద్దరిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు ఉన్నాయిబాన్సువాడ ఎక్సైజ్ సీఐ పని తీరుపై తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి ఇష్టం వచ్చినట్లు కళ్ళు దుకాణాలు విక్రయించేందుకు అనుమతులు ఇచ్చి గుత్తి మొక్కలు దారులకు వత్తాసు పలికారు అనే ఆరోపణలు ఉన్నాయి బాన్సువాడ ఎక్సైజ్ శాఖ పరిధిలో అనుమతులు కేవలం కొన్ని కళ్ళు దుకాణాలకు మాత్రమే ఉన్నాయని మిగతా కళ్ళు దుకాణాలు పూర్తిగా అనుమతులు లేకుండా ఎక్సైజ్ సీఐ అనుమతితోనే కొనసాగుతున్నాయని విమర్శలు వెలువెత్తుతున్నాయి ఎక్సైజ్ సీఐ పనితీరుపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకునేలా అధికారులు విచారణ చేపట్టాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నారు. కల్తీకల్లి విక్రాయులపై అక్రమంగా వెలిసిన కళ్ళు దుకాణంలో వెంటనే మూసి వేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ సీఐ పై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు ఉన్నత అధికారులను వేడుకుంటున్నారు.ప్రకృతి సిద్ధమైన తాటి, ఈత చెట్ల నుంచి తీసిన కల్లు ఆరోగ్యకరమైంది. స్వచ్ఛమైన ఈ కల్లును సేవించడం వల్ల కిడ్నీ సంబంధిత సమస్యలు సైతం నయమవుతాయి. డిమాండ్ మేరకు ఉత్పత్తి లేకపోవడం, మద్యం ధరలు ఎక్కువగా ఉండటంతో రోజువారీ కూలీలు కృత్రిమంగా లభించే కల్లుకు అలవాటుపడుతున్నారు. ప్రజల్లోని ఈ బలహీనతను కొంత మంది కల్లు వ్యాపారులు సొమ్ము చేసుకుంటారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, ఆల్ప్రాజోలమ్ వంటి ప్రమాదకరమైన రసాయణాలను వినియోగించి కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. అక్రమ కృత్రిమ కల్లును అరికట్టాలని కోరురా వెలసిన అనుమతులు లేని కళ్ళు కాంపౌండ్లను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. కల్తీ కృత్రిమ కళ్ళు తయారిదారులపై విక్రయదారులపై కేసులు నమోదు చేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు విక్రయదారుల తో కుమ్మక్కై మామూల్లో మత్తులో జోగుతూ కేసులో వేసేందుకు ససే మీరా అంటున్నారు. కల్తీ కళ్ళు విక్రయదారులు తయారీదారులు ఎక్సైజ్ శాఖ అధికారులతో అమ్యామ్యలు కొనసాగిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. కేవలం ఒకరిద్దరిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి.


# జగన్ పాదయాత్ర 2.0



విజయవాడ, జూలై 2, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది పూర్తయింది. టీడీపీ-జనసేన-బీజేపీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చంద్రబాబునాయుడు సీఎం అయ్యారు. జనసే అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసీపీ ఈ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ క్రమంలో కూటమి సర్కార్ ఏడాది పాలన తర్వాత వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. యువనేతల సమావేశంలో తన నిర్ణయం ప్రకటించారు.జగన్ 2017-19 మధ్య చేసిన 'ప్రజా సంకల్పయాత్ర' ఆయనకు రాజకీయంగా గణనీయమైన విజయాన్ని అందించింది. ప్రజల మధ్య ఉండడం, వారి సమస్యలను ఆలకించడం ద్వారా ఆయన వైసీపీని అధికారంలోకి తీసుకొచ్చారు. రాబోయే ఎన్నికల ముందు కూడా అదే ఆయుధం ఎక్కుపెట్టాలని జగన్ భావిస్తున్నారు. ఇది జగన్ 'మాస్ కనెక్ట్' వ్యూహాన్ని సూచిస్తుంది. ఈ పాదయాత్ర ద్వారా, ప్రజలతో భావోద్వేగ సంబంధాన్ని బలోపేతం చేయడంతోపాటు, ప్రతిపక్ష హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేయాలని జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.జగన్ తన ప్రకటనలో సోషల్ మీడియా శక్తిని గుర్తించారు, దాన్ని 'ఫోన్ ఆయుధం'గా పేర్కొన్నారు. ఈ రోజుల్లో సోషల్ మీడియా రాజకీయ ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోంది. వైసీపీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేయాలని, అన్యాయాలను తక్షణం సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని జగన్ సూచించడం, ఆధునిక రాజకీయ వ్యూహంలో డిజిటల్ వేదికల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ వ్యూహం ద్వారా యువ ఓటర్లను, సోషల్ మీడియా యాక్టివిస్టులను ఆకర్షించి, పార్టీ సందేశాన్ని వేగంగా, విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని జగన్ భావిస్తున్నారు.జగన్ యువ నేతలతో సమావేశంలో ఈ ప్రకటన చేయడం కేవలం పాదయాత్ర గురించి మాత్రమే కాదు, పార్టీ భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేయడంలో కూడా భాగమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యువ నేతలను ఉత్సాహపరచడం, వారిని సోషల్ మీడియా యాక్టివిస్టులుగా మార్చడం ద్వారా, జగన్ రాజకీయంగా చురుకైన, డిజిటల్ యుగానికి అనుగుణమైన నాయకత్వాన్ని తయారు చేస్తున్నారు. ఈ వ్యూహం ద్వారా యువతలో వైసీపీ ఆకర్షణను పెంచడంతోపాటు, ఎన్నికల్లో కీలక ఓటరు వర్గాన్ని లక్ష్యం వ్యూహంగా పేర్కొంటున్నారు.

# చంద్రబాబు కొత్త ఒరవడి

రాజమండ్రి, జూలై 2, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. విజనరీ నాయకుడుగా, టెక్నాలజీ సీఎంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ప్రజలతో మమేకమవుతూ జనాదరణ పొందుతున్నారు. ఏడాది పాలనలో ప్రతీనెల ఒక జిల్లా లేదా ప్రాంతంలో పర్యటించి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో పరిపాలనపై ఎక్కువ దృష్టి పెట్టి, ప్రజా సంబంధాలను కొంతవరకు నిర్లక్ష్యం చేస్తారనే విమర్శలను ఎదుర్కొన్నారు. అయితే, 2024 జూన్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఈ విమర్శలను పటాపంచలు చేస్తూ, ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేసుకుంటున్నారు. ప్రతినెలా 1వ తేదీన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటూ, గత 12 నెలలుగా అత్యంత చురుకైన ప్రజా సంబంధాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలను స్వయంగా అర్థం చేసుకుంటూ, పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.2024 జూలై 1 నుంచి ప్రారంభమైన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు స్వయంగా భాగస్వామ్యం కావడం ఒక విషేశం. ఈ కార్యక్రమం కేవలం పింఛన్‌ల పంపిణీకే పరిమితం కాకుండా, ప్రజలతో రోజంతా గడిపే అవకాశంగా మారింది. తాజాగా కోవూరు మల్కాపల్లి గ్రామంలో ఈ రోజు (జూలై 1, 2025) జరిగిన 12వ వరుస కార్యక్రమంలో, చంద్రబాబు పింఛన్ పంపిణీని పూర్తి చేసి, స్థానికులతో సంభాషించి వారి అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకున్నారు. ఈ విధానం ద్వారా, ఆయన పాలనా వ్యవస్థలోని లోటుపాట్లను గుర్తించి, వాటిని సరిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు చంద్రబాబు వయస్సును సమస్యగా పేర్కొంటూ విమర్శలు చేసినప్పటికీ,



చంద్రబాబు తన చురుకైన పనితీరుతో వాటిని తిప్పికొడుతున్నారు. 70 ఏళ్ల వయసులోనూ, ఆయన ప్రజల మధ్యకు వెళ్లి, వారితో నేరుగా మాట్లాడటం, సమస్యలను వినడం వంటి చర్యల ద్వారా తన శక్తిసామర్థ్యాలను నిరూపించుకుంటున్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలో ఇటువంటి చురుకైన ప్రజా సంబంధాలు కనిపించలేదని, చంద్రబాబు ఈ విషయంలో ఒక ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పవచ్చు.ఈ నూతన విధానం కేవలం పింఛన్ పంపిణీకే పరిమితం కాకుండా, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించే వేదికగా మారింది. ప్రతి నెలా గ్రామస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలు, పాలనా వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతున్నాయి. ఈ చర్యలు ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకాన్ని కలిగిస్తూ, చంద్రబాబు నాయకత్వంలో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి

# రైతుల్లో నిరాశ... నిస్పృహ..

ఏలూరు, రాజమండ్రి, జూలై 02, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా, రైతులకు ఇచ్చిన హామీలు ఇంకా కాగితాల్లోనే మిగిలిపోవడంతో ఆంధ్రప్రదేశ్లో రైతాంగం తీవ్ర నిరాశ, నిట్టూర్పులతో అలమటిస్తోంది! వ్యవసాయ రంగంపై నిర్లక్ష్యాన్ని బట్టి చంద్రబాబు మునుపటి వైఖరి మారలేదనే స్పష్టమౌతోంది. కూటమిలో తెలుగుదేశంతో పాటు జనసేన, బీజేపీలు చేరి ఇచ్చిన ఎన్నికల ఉమ్మడి హామీల అమలుకూ రైతాంగం నోచుకోవడం లేదు. హామీల మేరకైనా వ్యవసాయ సమస్యల్ని తీర్చి చరిత్ర గతిని మారుస్తారా? ఇదే నిర్లక్ష్యం కొనసాగించి చరిత్రహీనులుగా మిగులుతారా? అని ఏపీ రైతాంగం ప్రశ్నిస్తోంది.సూపర్ సిక్స్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన హామీలు రైతులకు గుర్తున్నాయి. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20,000 పెట్టుబడి సాయం ఇస్తామని "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూటమి పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాయి. కానీ, ఏడాది గడిచినా ఈ హామీ నెరవేరలేదు. రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదు. ఏడాదిలో 143 హామీలు నెరవేర్చామని కూటమి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు, కానీ రైతులకు సంబంధించిన హామీలు ఎన్ని నెరవేరాయి? అనే ప్రశ్నకు సమాధానం.. సున్నా! "మీరు ఇచ్చిన మాట ప్రకారం రూ.20,000 ఎప్పుడు ఇస్తారు?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి గ్రామంలో రైతులు ఈ హామీని గుర్తు చేస్తూ, తమ ఖాతాల్లో డబ్బు జమ చేయాలని కోరుతున్నారుకేవలం ధాన్యం సేకరణ విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల రైతులు సంతృప్తిగా ఉన్నారు. పీపుల్స్ పల్స్ సర్వేలో రైతులు చెప్పినట్లు, ధాన్యం సేకరణ తర్వాత నగదు చెల్లింపులు వెంటనే జరుగుతున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం 55,57,525 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. 8,50,342 మంది రైతులకు రూ.13,584 కోట్ల చెల్లింపులతో పాటు, గత ప్రభుత్వం బకాయి పడిన రూ.1674 కోట్లు కూడా చెల్లించింది. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఫిర్యాదూ లేదు. కానీ, రైతుల సమస్యలు కేవలం ధాన్యం సేకరణతోనే ముగిసిపోతాయా అనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తోంది. పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధర, నీటి సౌకర్యం, ఉచిత బీమా, అన్నదాత సుఖీభవ ఎప్పుడని వారడుగుతున్నారు.'సూపర్ సిక్స్' పేరిట రైతులకు ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, పాడి రైతులకు రూ.2 లక్షల సబ్సిడీతో షెడ్డుల నిర్మాణం వంటివి చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికల్లో ప్రకటించాయి. ఇప్పుడు అవి అమలవుతున్నాయని రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ చెప్పలేదు. 60 లక్షలకు పైగా ఉన్న పాడి రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కూటమి నెరవేర్చలేదు. "మాకు షెడ్డులు ఎక్కడ? డ్రిప్ పరికరాలు ఎక్కడ?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. కాగితాలకే తప్ప ఇవేవీ గ్రామాలకు చేరలేదని స్పష్టమవుతోంది.అటు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి కూడా రైతుల కంటే కంప్యూటర్లు, కంపెనీలే ముఖ్యమని అధిక శాతం రైతులు అభిప్రాయపడ్డారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు కౌలు రైతుల సమస్యలపై గళమెత్తారు. కానీ, అధికారంలోకి వచ్చాక కౌలు రైతుల గురించి మాట్లాడటం మానేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "పవన్ కళ్యాణ్ సినిమాల గురించి, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారు, కానీ రైతుల గురించి ఒక్క మాటా లేదు!" అని ఆకువీడులో ఓ రైతు అన్నాడు. "కౌలు రైతుల కోసం పవన్ ఏం చేశాడు?" అని సత్తెనపల్లిలో జనసేన సానుభూతిపరుడైన శ్రీనివాస్ అనే రైతు ప్రశ్నించాడు.కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ అప్పుడప్పుడూ రైతుల సమస్యలపై మాట్లాడినా, అవి అరణ్య రోదనలుగా మిగిలిపోతున్నాయి. ఉద్యమ తరహాలో కార్యక్రమాలు లేవు. " కమ్యూనిస్టు అనుబంధ రైతు సంఘాలు రైతు సమస్యలపై మాట్లాడుతున్నా... వారి బలం సరిపోవడం లేదు. వారు లేవనెత్తిన అంశాలు వినే నాథుడే లేరు!" అని కమ్యూనిస్టు రైతు సంఘ నాయకుడు జమలయ్య చెప్పారు.ఏడాది కాలంగా, ఖరీఫ్, రబీ సీజన్లలో కరువు, తుఫాన్లతో నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా చేతులు దులుపుకుంది. ఉచిత పంట బీమా పథకాన్ని కూడా ఎత్తివేయడంతో రైతులకు నష్టపరిహారం అందకుండా పోయింది. పెసర, శెనగ, మినుములు, కంది వంటి పంటలకు పెట్టిన పెట్టుబడి వెనక్కి రాక, రైతులు నష్టపోతున్నారు.ప్రభుత్వం పెసరకు రూ.8682, మినుములకు రూ.7400, ఎర్ర శెనగలకు రూ.5440 మద్దతు ధరలు ప్రకటించినా అవి రైతులకు అందడం లేదని పరిశీలనలో వెల్లడయ్యింది. వ్యాపారులు, దళారులు కనీసం రూ.1500 తక్కువకు కొంటున్నారని రైతులు ఆందోళనగా చెబుతున్నారు. కనీస మద్దతు ధర అమలు చేయించే వ్యవస్థే లేదు. ప్రభుత్వానికి ఇది పట్టడం లేదు.కౌలు రైతుల కోసం ఎన్నికల ముందు కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త కౌలు చట్టం తెస్తామని, గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పారు. కానీ, రాష్ట్రంలో 40 లక్షల మంది కౌలు రైతుల్లో లక్ష మందికి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. ఈ గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పంట బీమా వారికి వర్తించడం లేదు. బ్యాంకులో రుణాలు పొందడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. "కౌలు రైతుల సమస్యలు పట్టించుకునే నాయకుడు ఎవరూ లేరు!" అని సత్తెనపల్లిలో కాపు సామాజిక వర్గానికి చెందిన రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమను విత్తన రాజధానిగా, హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని కూటమి హామీ ఇచ్చింది. కానీ, రైతుల భూములను సోలార్, గ్రీన్ ఎనర్జీ కంపెనీలకు అప్పగిస్తున్నారని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. కోత మామిడి కిలో రూ.5 కే అమ్మకాలు జరుగుతున్నాయి. మామిడి గుజ్జు పరిశ్రమలు రూ.12 హామీ ఇచ్చినా అమలు చేయడం లేదని నూజివీడులో కోటేశ్వరరావు అనే రైతు చెప్పారు.ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్కు రూ.1.50, ట్రాన్స్ఫార్మర్ ధర తగ్గింపు హామీలు కూడా నెరవేరలేదు. అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధర రూ.1,050 వరకు పలుకుతుంటే, కంపెనీలు రూ.500 కంటే తక్కువకు కొంటున్నాయని రవి అనే ఆక్వా రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాదిన పంజాబ్ రైతులు ఉద్యమించేవరకు ఇక్కడి ప్రభుత్వం పట్టించుకోదని వామపక్ష సానుభూతి పరుడైన ఈ రైతు చెప్పారు.

# ఫ్రీ బస్సు కోసం పక్కా ప్లాన్

విజయవాడ, జూలై 2, ఎన్నికల్లో హమీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించనున్నారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలన్నారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని? ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార




బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.

మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ కింద అందిస్తోంది.

# ఏం జరుగుతోంది... అన్నంలో బొద్దింకలా...

విశాఖపట్టణం, జూలై 2, మనం భోజనం చేస్తుంటే అనుకోకుండా ఏదైనా రాయో.. ఇంకోటో వస్తే చాలా ఇబ్బంది పడతాం. ఆ సమయంలో కష్టమైనా సరే భోజనాన్ని పక్కన పెడతాం . ఎందుకంటే ఒక మనిషికి భోజనం అత్యంత ముఖ్యమైనది. ఎన్ని కష్టాలు పడినా సరే సంతృప్తిగా భోజనం చేయడానికే.. అలాంటి భోజనంలో ఏదైనా క్రిమి కనిపిస్తే.. కీటకం లాంటిది చనిపోయినట్టు అనిపిస్తే ఇంకేమైనా ఉందా.. ఇలాంటి అనుభవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి అనితకు ఎదురయింది..బీసీ హాస్టల్ ను సందర్శించడానికి ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి మంగళవారం వెళ్లారు. అక్కడ వసతి పొందుతున్న బాలికలతో మాట్లాడారు. వారికి ప్రభుత్వం తరఫున లభిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడి బాలికలతో కాసేపు మాట్లాడారు. ఈలోపు మధ్యాహ్నం భోజనం సమయం కావడంతో.. ఆమె అక్కడ పిల్లలతో కలిసి కూర్చున్నారు. విద్యార్థులతో మాదిరిగానే భోజనం చేయడానికి ఆమె రెడీ అయ్యారు. ఈ లోగానే అక్కడి హాస్టల్ నిర్వాహకులు భోజనం పెట్టారు. భోజనం తినడానికి అనిత రెడీ అవుతుండగా ఆమె ప్లేట్లో బొద్దిగా కనిపించింది. దీంతో వెంటనే ఆమె సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయకుండానే.. తన చేతికి దొరికిన బొద్దింకను చూపిస్తూ.. నేను తింటున్న ప్లేట్లోనే ఇలా బొద్దింక కనిపించింది.. ఇక విద్యార్థుల సంగతి ఏమిటని అనిత ప్రశ్నించారు.అనిత చేతికి బొద్దింక దొరికిన వీడియోను వైసీపీ అనుకూల సోషల్ మీడియా హ్యాండిల్స్ విపరీతంగా ట్రోల్ చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హాస్టళ్ల నిర్వహణ అధ్వానంగా మారిందని.. విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడవక ముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో విఫలమైందని విమర్శించడం మొదలుపెట్టాయి.. ఇక దీనికి కూటమి నాయకులు కూడా సరిగానే స్పందిస్తున్నారు. "బొద్దింక ఉందని మంత్రి అక్కడి నుంచి వెంటనే లేచి రాలేదు. అక్కడి నిర్వాహకులతో మాట్లాడి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీ పరిపాలన కాలంలో ఏనాడైనా ఇలా హాస్టళ్లను సందర్శించారా? విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారా? తప్పు జరిగిందని మంత్రి చెప్పారు. దాని పరిష్కారానికి చర్యలు కూడా తీసుకుంటామని అన్నారు. ఈ మాత్రం సోయి మీ ప్రభుత్వంలో ఉందా అంటూ" కూటమి నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.పాయకరావుపేట బీసీ బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో లేకపోవడం, భోజనం మెనూ సరిగా అమలు జరగకపోవడంపై సమగ్ర విచారణ చేసి రెండ్రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించాను. విద్యార్థులతో కలిసి భోజనం చేసి.. హాస్టల్ లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం? ఇక ఈ ఘటన తర్వాత రాష్ట్రంలో ఉన్న అన్ని వసతి గృహాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని.. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. బొద్దింక ఘటనను ప్రభుత్వం సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీనిపై వివరణ ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. హోమ్ మంత్రి ఆకస్మికంగా వసతి గృహాన్ని సందర్శించడం వల్ల ఈ లోపాలు మొత్తం బయటికి కనిపించాయని.. రాష్ట్రంలో ఉన్న వసతి గృహాల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని విద్యార్థి సంఘం నాయకులు చెబుతున్నారు.



# భోజనం చేసి రెండు యాలకులు నమిలితే - హైబీపీ, గ్యాస్ సమస్యలకు చెక్..!!



ప్రతీ ఇంటా ఖచ్చితంగా ఉండే మసాలా దినుసు యాలకు. యాలకులను వేస్తే కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. యాలకులో ఎంతో ఆరోగ్యం ఉంది. శరీరానికి కావాల్సిన పోషకాలతో పాటు గా ఔషధ గుణాలు ఇందులో ఉంటాయి. యాలకులను భోజనం చేసిన తరువాత నోట్లో వేసుకుని నమిలితే ఆరోగ్య పరంగా ఉండే ప్రయోజనాలను పలు పరిశోధనల్లో వెల్లడించారు. ఇందులో ఉం? కార్మినేటివ్ గుణాలు జీర్ణాశయ సమస్యలను తగ్గిస్తాయి. అదే విధంగా గుండె.. నోటి సమస్యలకు యాలకులు మేలు చేస్తాయని పరిశోధనలు వెల్లడించాయి. యాలకు ప్రతీ రోజు అన్నం తిన్న తరువాత రెండు నమిలితే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. అందులో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలకులను తినడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. యాలకులను తింటుంటే అజీర్తి, గుండెల్లో మంట, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి, పొట్టలో అసౌకర్యం, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమ స్య ల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే వీటి ద్వారా వచ్చే నోటి దుర్వాసన కూడా తగ్గిపో తుంది. యాలకుల్లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. యాలకుల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ – ఫినోలిక్ ద్వారా కణాలకు నష్టం లేకుండా నివారించే అవకాశం ఉంటుంది. తద్వారా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. బీపీని నియంత్రించడంలో యాలకులు అద్భుతంగా పనిచేస్తాయని పరిశోధనల్లో వెల్లడైంది. వీటి ల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ యాలకు ల ను తినడం వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు సైతం ఉంటాయి. అందువల్ల వీటిని రోజూ తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. వీటిల్లో ఉండే యాంటీ మైక్రోబియల్, యాంటీ సెప్టిక్ గుణాల కారణంగా నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గిపోతుంది. దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉ ంటాయి.

# ప్రతీరోజూ ఉదయం ఈ సహజ డీటాక్స్ పానీయాలతో ఆరోగ్యం, అందం!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలని ఎవరి కోరుకోరు చెప్పండి.. అటువంటి ఆరోగ్యం కోసం ప్రతిరోజు ఉదయం లేవగానే కొన్ని రకాల డ్రింక్స్ తాగడం వల్ల ఎంతో బెనిఫిట్ ఉంటుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు ఒకే రకమైన డ్రింక్స్ తాగడం కంటే, ఆరోగ్యకరమైన డ్రింక్స్ కొన్ని రోజులపాటు కొన్ని అలవాటు చేసుకుంటే, వాటిని మార్చి మార్చి తాగుతుంటే ప్రయోజనాలు మెరుగ్గా ఉంటాయని కూడా చెబుతున్నారు. ప్రతీరోజూ ఉదయమే ఈ డ్రింక్స్ తో లాభం కొన్ని రకాల డ్రింక్స్ తాగడం వల్ల బాడీ డిటాక్సిఫై అవుతుందని, అందం, ఆరోగ్యం రెండూ వస్తాయని అటువంటి డ్రింక్స్ గురించి ప్రస్తుతం మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఇక ఉదయం తెల్లవారుజామున లేవగానే మనం తాగవలసిన కొన్ని డ్రింక్స్ లో ఒక మూడు డ్రింక్స్ గురించి ఈరోజు మనం చెప్పుకుందాం. తులసితో సహజ డిటాక్స్ ఉదయం లేవగానే ఏదైనా సహజ సిద్ధమైన డ్రింక్ ను మన ఆహారంలో భాగంగా చేసుకోవడం సహజ డిటాక్స్‌ను అందిస్తుంది. ఇవి రోజును తాజాదనంతో ప్రారంభించడానికి సహాయపడతాయి. తులసి, నిమ్మ, ఉసిరి వంటి భారతీయ మూలికలు డిటాక్సిఫైయింగ్ లక్షణాల కోసం ప్రసిద్ధి చెందాయి. తులసి, పవిత్ర తులసిగా కూడా పిలుస్తారు, రోగనిరోధక శక్తిని పెంచడం మరియు ఒత్తిడిని తగ్గించడం కోసం తులసి చాలా ప్రసిద్ధి చెందింది. 5 5 00:01 / 01:59 నిమ్మ మంచి డిటాక్స్ డ్రింక్ నిమ్మ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది, అయితే ఉసిరిలో విటమిన్ అ సమృద్ధిగా ఉంటుంది. ఈ మూడింటిని వివిధ రూపాలలో తీసుకోవచ్చు. తులసి ఆకులను టీగా మరిగించి, ఉ దయం లేచిన వెంటనే తాగినట్లయితే అది మంచి డిటాక్స్ డ్రింక్ గా పనిచేస్తుంది . నిమ్మను కూడా ఉదయం లేవగానే కాస్త గోరువెచ్చని నీటిలో రసాన్ని పిండుకొని, తేనెను కలుపుకొని తీసుకున్నట్లయితే, జీర్ణశక్తికి సహాయపడుతుంది. నిమ్మ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉసిరి రసాన్ని తీసుకున్నా ఫుల్ బెనిఫిట్స్ ఇక ఉ సిరిలో ఉండే ప్రత్యేకమైన లక్షణాలతో ఉసిరి కూడా మన శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి ఎంతో బాగా దోహదం చేస్తుంది. రోజువారి జీవితంలో ఈ మూడు డ్రింక్స్ ను ఉదయం పూట తీసుకోవడం వల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పోయి శరీరం ఆరోగ్యంగా మారుతుంది. అయితే ఏ డ్రింక్ ని తీసుకున్నప్పటికీ ఒక క్రమ పద్ధతిలో తీసుకోవలసిన అవసరం ఉంది.



# అంజీర్ ఆరోగ్యానికి మంచిదేనా..? నిపుణులు ఏం చెబుతున్నారంటే..?

అంజీర్ (అంజూర) పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిసిందే. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడం, గుండె ఆరోగ్యాన్ని పెంచడం, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడం, బరువు నిర్వహణకు సహాయపడటంతో పాటు యాంటీఆక్సిడెంట్ల కారణం గా మంటను తగ్గించి, ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, వర్షాకాలంలో ఈ పండ్లను తినడం సురక్షితమేనా అనే సందేహాలకు నిపుణులు తాజాగా స్పష్టత ఇచ్చారు. వానా కాలంలో అంజీర్ ప్రయోజనాలు: నిపుణుల అభిప్రాయం ప్రకారం, వర్షాకాలంలో అంజీర్ పండ్లు తినడం చాలా ప్రయోజనకరంగా ఉ ంటుంది. వీటిలో సమృద్ధిగా ఉండే ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు జీర్ణక్రియకు అద్భుతంగా సహాయపడతాయి. వర్షాకాలంలో జీర్ణ సమస్యలు సర్వసాధారణం కాబట్టి, ఈ పండ్లు ఉపశమనాన్ని అందిస్తాయి. అంతేకాదు, ఇవి అవసరమైన ఖనిజాలను అందించి,



శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో తోడ్పడతాయి. ’ అంజీర్‌లో కరిగే, కరగని ఫైబర్ ఉండటం వల్ల ప్రేగు కదలికలు నియంత్రించబడి, మలబద్ధకం నివారించబడుతుంది. ఇందులో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు బలమైన రోగనిరోధక వ్యవస్థకు తోడ్పడి, శరీరం కాలానుగుణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి.ˇ ఆరోగ్య ప్రయోజనాలు: తాజా అంజీర్‌లలో అధిక నీటి శాతం ఉండటం వల్ల, ముఖ్యంగా తేమతో కూడిన వర్షాకాలంలో శరీరం హైడ్రేటెడ్‌గా ఉండేందుకు ఇవి తోడ్పడతాయి. జింక్, మాంగనీస్, మెగ్నీషియం, ఇనుము వంటి ఖనిజాలు, ఫోలేట్ కూడా పుష్కలంగా ఉండటం వల్ల పునరుత్పత్తి ఆరోగ్యం మెరుగుపడుతుంది, ఇన్ఫెక్షన్లు, దగ్గులను ఎదుర్కోవడానికి సహాయపడతాయి. అధ్యయనాల ప్రకారం, అంజీర్ రక్తపోటును తగ్గించి, కొలెస్ట్రాల్ ప్రొఫైల్‌లను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా తోడ్పడుతుంది. ముఖ్య గమనిక: సాధారణంగా అంజీర్ ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ఎండిన అంజీర్‌లో చక్కెర శాతం ఎక్కువగా ఉ ంటుంది మరియు అవి నిర్జలీకరణానికి దారితీసే అవకాశం ఉంది. అందుకే, వర్షాకాలంలో తాజా అంజీర్ పండ్లు ఉత్తమ ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆరోగ్యంపైన దానిమ్మ అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!

ఆరోగ్యవేం మహాభాగ్యం అంటారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పండ్లు కీలకపాత్ర పోషిస్తాయి. అటువంటి పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటి. దానిమ్మ పండ్లు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. దానిమ్మ పండ్లలో ఉండే పోషకాలు మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దానిమ్మతో ఆరోగ్య ప్రయోజనాలు దానిమ్మ గింజల్లో విటమిన్ అ , విటమిన్ ఐ, ఫోలేట్ మరియు పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. దానిమ్మ పండ్లు మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తపోటును నియంత్రిస్తాయి. కడుపులో మంట తగ్గిస్తాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బరువు నిర్వహణకు దానిమ్మ చాలా సహాయపడుతుంది. దానిమ్మలో ఉండే ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో మరియు మెటబాలిజాన్ని పెంచడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే




దానిమ్మ ఆరోగ్యకరమైన బరువును నిర్వహించాలనుకునే వారికి ఇవి మంచి పండ్లుగా చెప్పవచ్చు. దానిమ్మ పండులో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడం, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. దానిమ్మ పండులో ఉండే పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. దానిమ్మ పండులో ఉండే సహజ చక్కెరలు మన రక్తంలోని చక్కర స్థాయిలు పెరగకుండా నియంత్రించి డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తాయి .’ అందానికి, ఆరోగ్యానికి దానిమ్మ దానిమ్మ పండులో ఉండే పోషకాలతో మెదడు పనితీరు మెరుగుపడుతుంది. దానిమ్మ పండు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. దానిమ్మలో ఉ ండే పోషకాలు మన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంతో పాటు, జుట్టు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. చర్మ నిగారింపు దానిమ్మ పండులో ఉండే పోషకాలతో లభిస్తుంది. దానిమ్మ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మకణాలు దెబ్బతినకుండా కాపాడి మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. దానిమ్మ పండు ఇలా తింటేనే బెనిఫిట్స్ అయితే దానిమ్మ పండును తినడం మేలు చేస్తుందని భావించి అధికంగా తినడం మాత్రం మంచిది కాదు. ఏ పండు తిన్నప్పటికీ దానిని ప్రతిరోజు పరిమితంగా తినడమే ఆరోగ్యానికి మంచిది. దానిమ్మ పండును నేరుగానే కాదు అనేక సలాడ్ లలోనూ, రక రకాల వంటల లోనూ, జ్యూస్ గానూ తీసుకోవచ్చు.

# పీరియడ్ నొప్పుల కోసం మెడిసిన్ దండగ.. నొప్పులు తగ్గించే ఆహారాలు ఉండగా!

చాలా మంది మహిళలు పీరియడ్స్ సమయంలో చాలా అసౌకర్యాన్ని అనుభవిస్తారు. ప్రతీ నెల పీరియడ్ వస్తుంది అంటేనే భయపడేవారు లేకపోలేదు. కడుపు నొప్పి, నడుం నొప్పి సమస్యలతో లేవలేని స్థితిలో ఉండే మహిళలు ఇంకా చాలా మందే ఉన్నారు. అయితే, కొన్ని ఆహారాలు మహిళలకు సంబంధించి పీరియడ్స్ నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని మీ ఆహారంలో చేర్చడం వలన ఉపశమనం అందించవచ్చు . పీరియడ్స్ సమయంలో ఇవి తినండి మంచి పౌష్టికాహారం మహిళల మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మహిళలు పీరియడ్స్ సమయంలో కొన్ని ఆహారాలు తింటే, నెలసరి కారణంగా కలిగే కడుపునొప్పి, నడుము నొప్పి వంటి సమస్యల నుండి బయటపడవచ్చు. మహిళలు పీరియడ్స్ సమయంలో పండ్లు తింటే నెలసరి నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అరటిపండ్లు మరియు నారింజ వంటి పండ్లు విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు నెలసరి నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. వీటితో నెలసరి నొప్పి నుండి రిలీఫ్ మహిళలు పాలకూర వంటి ఆకుకూరలను భాగంగా చేసుకోవడం వల్ల కూడా పీరియడ్స్ నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. ఓట్స్ మరియు బ్రౌన్ రైస్ వంటి ధాన్యాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. శక్తి



స్థాయిలను నిర్వహిస్తుంది. వీటిని తీసుకోవడం పీరియడ్స్ సమయంలో వచ్చే మూడ్ స్వింగ్స్ మరియు అలసటను నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇవి తిన్నా ఆ నొప్పులు రావు బాదం మరియు వాల్నట్ వంటి పప్పులు ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటాయి. ఈ కొవ్వులు వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఫ్లాక్స్ సీడ్స్ వంటి గింజలు ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటాయి, ఇవి కూడా పీరియడ్ నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. మన ఆహారంలో తీసుకునే లీన్ ప్రోటీన్స్ కూడా నెలసరి నొప్పి నుంచి కాపాడతాయి. మంచి ఆహారపు అలవాట్లతో బహిష్టు సమస్యల నుండి రిలీఫ్ చికెన్, చేపల వంటి లీన్ ప్రోటీన్లు పీరియడ్స్ సమయంలో నొప్పులను తగ్గిస్తాయి. హెర్బల్ టీలు నెలసరి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి. నెలసరి సమయంలో మంచి ఆహారపు అలవాట్లతో బహిష్టు నొప్పుల నుంచి, సమస్యల నుంచి రిలీఫ్ పొందవచ్చు.




# రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రం

## గ్రామీణ నేపథ్యంలో కొత్తపల్లిలో ఒకప్పుడు




ప్రస్తుతం వైవిధ్యమైన కథలతో ప్రయోగాలు చేస్తున్న రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సినిమా పేరే ఆసక్తికరంగా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అని పెట్టారు. గ్రామీణ నేపథ్యం తో సాగే ఈ భావోద్వేగ కథ వెనక సున్నితమైన సామాజిక సందేశం కూడా ఉంది. ఈ చిత్రానికి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' వంటి చిన్న సినిమాలతో పెద్ద సెన్సిబుల్ హిట్స్ అందించిన ప్రవీణ, ఈసారి మరింత లోతైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కథలో గ్రామీణ యువకుడు తన జీవితంలో ఎదురైన ఓ అనూహ్య సంఘటన, తరువాత ఎదుర్కొన్న ప్రయాణాన్ని చూపించ నుంది. మారుతున్న సమాజంలో గ్రామీణ సంస్కృతి, విలువలు, సంబంధాలు ఎలా మాయమవుతున్నాయనే విషయాన్ని ఈ చిత్రం లోతుగా చూపనుంది. కాగా ఈ మూవీలో రానా, పూర్తి గ్రామీణ గెటప్‌లో కనిపించనున్నాడు. ఇప్పటి వరకు చూడని ఓ మెలోడ్రామా టిక్, ఎమోషనల్ కోణంలో రానా నటనను ఈ సినిమాలో చూడబోతున్నాం. మేకర్స్ చెబుతున్న దానివల్ల ఇది రానా కెరీర్‌లో కొత్త మలుపు కావొచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు లాస్ ఏంజిల్స్‌కి చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ విజువల్స్ అందిస్తుండగా, ఈ 'కొత్తపల్లిలో ఒకప్పుడు' త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే టైటిల్ పాయింట్, కాన్సెప్ట్ విషయంలో మంచి బజ్ క్రియేట్ అవ్వగా. ఇప్పుడు చూడాల్సిందల్లా ఈ కొత్త ప్రయోగం రానాకు హిట్ అందిస్తుందా లేదా అన్నది.

# ఇండియన్ సినిమాను ఉన్నతంగా నిలిపే యత్నం

## ప్రత్యేకంగా సిద్ధం అవ్వుతున్న వార్-2

ఇండియన్ సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యష్ రాజ్ ఫిలిమ్స్, బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ సిద్ధమవుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ల కలయికలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2' ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. వార్ 2లో యాక్షన్ ఒక్కటే కాదు? ఎనర్జీ పరంగా దుమ్ములేపే డాన్స్ నెంబరు కూడా ఉండబోతోంది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ డ్యాన్సర్లు అని పేరొందిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరు కలిసి ఒకే స్క్రీన్‌పై స్టెప్పులేస్తే, అది రొటీన్ సాంగ్ మాదిరిగా కాకుండా డైనమిక్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ కోసం ఇద్దరు హీరోలు రిహార్సల్స్ చేయగా,ఈ రోజు నుంచే షూటింగ్ ప్రారంభమైంది. ఈ డాన్స్ నంబర్‌కి టాప్ కొరియోగ్రాఫర్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పలు రోజులు కొనసాగనుండగా, ఇందులో హైవోల్టేజ్ ఎనర్జీ, ఇంటెన్స్ స్టెప్స్ ఉ ండనున్నాయన్న టాక్ ఫిలింనగరంలో హీట్ పెంచుతోంది. వార్ 2ను కేవలం యాక్షన్ థ్రిల్లర్‌గా కాకుండా, అన్ని విభాగాల్లోనూ స్టాండర్డ్స్‌ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ ? హృతిక్ మధ్య ÷ట్స్ అన్నీ ఏకంగా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతుండగా, ఇప్పుడు డ్యాన్స్ ఎలిమెంట్ ఈ సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లనుంది. ఇద్దరికి సింగిల్ టేక్ డ్యాన్సర్లు అనే పేరుంది. ఎన్టీఆర్ తన బ్లాస్టింగ్ డ్యాన్స్ మూవ్‌లతో తెలుగులో తిరుగులేని డ్యాన్సర్‌గా గుర్తింపు పొందగా, హృతిక్ రోషన్ బాలీవుడ్‌లో తన స్టైలిష్ స్టెప్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. అలాంటి స్టార్లను ఒకే పాటలో చూడడం అంటే, అభిమానులకే




కాదు , ప్రేక్షకులందరికీ అది జీవితాంతం మరిచిపోలేని విజువల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డ్యాన్స్ సీక్వెన్స్‌తో పాటు పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్న ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ 'దేవర', హృతిక్ '÷టైర్' తర్వాత వీరిద్దరు కలిసి వార్ 2 చిత్రం చేస్తున్నారు. ఆగస్ట్‌లో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ట్రైలర్స్‌తో దూసుకుపోతున్న తమ్ముడు




టాలీవుడ్‌స్టార్ హీరో నితిన్ 'తమ్ముడు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. చివరిగా రాబిన్ హుడ్‌తో ప్రేక్షకులని పలకరించగా, ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దీంతో ఇప్పుడు దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తమ్ముడు సినిమా చేశారు. ఇది జూలై 4న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇంటర్వ్యూలు, ప్రీ రిలీజ్ ఈవెంట్స్ ఇలా సినిమాపై ఆసక్తిని కలిగించే ప్రయత్న చేశారు. మరో రెండు రోజులలో తమ్ముడు చిత్రం విడుదల కానుండగా, చిత్ర బృందం రిలీజ్ ట్రైలర్ కొద్ది సేపటి క్రితం విడుదల చేసింది. నేను పుట్టినప్పుడే మా అమ్మ చనిపోయింది.. అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది.నాకు అమ్మ అయిన నాన్న అయిన అన్నీ మా అక్కే అనే డైలాగ్ ఈ మూవీ సిస్టర్ సెంటిమెంట్‌తో రూపొందుతుంది అని తెలియజేస్తుంది. ట్రైలర్ ఎమోషన్స్, యాక్షన్ తో నిండిపోయింది. మూవీపై భారీ అంచనాలే పెంచింది. ఈ చిత్రం నితిన్‌కి తప్పక మంచి హిట్ ఇస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇందులో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ, స్వాశిక కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్రంలో నితిన్ కి అక్కగా ఒకప్పటి హీరోయిన్ లయ నటిస్తుండగా, ఈ చిత్రంతోనే రీ ఎంట్రీ ఇస్తుంది. మూవీకి సంబంధించిన విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్ లకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ఈ ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. అయితే పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్ ఇదే టైటిల్‌తో సినిమా చేశారు. సినిమా టైటిల్ ఒక్కటే అయినప్పటికీ స్టోరీలు మాత్రమ వేర్వేరుగా ఉండనున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ వాడడం పట్ల తాను సంతోషంగా లేనని నితిన్ రీసెంట్‌గా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ కథకు ఆ టైటిల్ మాత్రవే న్యాయం చేస్తుందని ప్రొడ్యూసర్ దిల్ రాజు, డైరెక్టర్ వేణు శ్రీరామ్ భావించి పట్టుబట్టి మరీ తనను ఒప్పించినట్టు నితిన్ చెప్పుకొచ్చారు.



# పవన్ షూటింగ్ స్పాట్‌లోకి చిరు ప్రత్యక్షం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడుపు తున్నారు. ప్రస్తుతం పవన్ చేస్తున్న ఈ సినిమాలు ఎప్పుడో విడుదల కావాలి. కాని ఆయన రాజకీయ పనుల వలన డిలే అవుతూ వచ్చాయి. ఇప్పటికే హరి హర వీరమల్లు చిత్ర షూటింగ్ పూర్తి చేయగా,ఈ మూవీని జూలై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పవన్ నటిస్తున్న మరో చిత్రం ఓజీ షూటింగ్ కూడా పూర్తైందని తెలుస్తుంది. సుజీత్ దర్శకత్వంలో యాక్షన్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్‌లో మూవీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఇక పవన్ ఖాతాలో ఉన్న మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నట్టు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. అయితే ఈ మూవీ సెట్‌కి మెగాస్టార్ చిరంజీవి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం రోజు ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టిన చిరంజీవి చిత్రీకరణను దగ్గరుండి వీక్షించారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో బయటకు వచ్చింది. ఇందులో చిరు షూటింగ్ సీన్?ను చూస్తుండగా, పవన్ కళ్యాణ్ పక్కనే ఉండడం మనం చూడవచ్చు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా బ్రదర్స్ ఇద్దరు చాలా రోజుల తర్వాత కలిసి కనిపించడంతో ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఈ చిత్రంలో రియల్ లైఫ్ సీన్‌ని హరీష్ ఎ÷-లాన్ చేసినట్టు సమాచారం. పవన్ కళ్యాణ్? ఆ మధ్య ఓ సందర్భంలో కారు రూఫ్?పై కూర్చొని ప్రయాణించడం మనం చూశాం. ఆయన కారు టాప్?పై కూర్చొని వెళుతుండగా, కారుకు ఇరువైపులా సెక్యూరిటీ, వెనకాల బైకులపై అభిమానులు వెళ్లారు. ఈ వీడియో అప్పట్లో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. ఇప్పుడు ఈ సీన్‌ని రీ క్రియేట్ చేసి సినిమాలో పెట్టనున్నాడట హరీష్ శంకర్. ఒకవేళ ఈ సీన్ సినిమాలో ఉంటే, థియేటర్లలో ఫుల్ విజిల్స్ పడడం పక్కా అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు.



## ఆషాడ నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు వజ్రవారాహి అవతారంలో వారాహి మాత



తిరుపతి(విజయ సారథి):తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు లో వెలసినటువంటి శ్రీ ఆదివారాహి అమ్మ వారి ఆషాడ నవరాత్రులలో భాగంగా జరుగుతున్న ఈ పూజా కార్యక్రమానికి ఇక్కడ శ్రీ ఆదివారాహి అమ్మవారూ వజ్ర వారాహి అవతార విశిష్టతను చాటేల వజ్రం లాంటి అఖండ శక్తి ప్రదర్శన వజ్ర వారాహి అవతారంలో అమ్మవారు భక్తులకు అపార బలాన్ని, దుర్భేద్యతను ప్రసాదిస్తారు. ఈ అవతారంలో అమ్మవారి రూపం శత్రు నాశనం, దుష్ట శమనానికి ప్రతీకగా నిలుస్తుంది.ఆత్మబలానికి ప్రేరణ ఈ రోజున అమ్మవారిని దర్శించేవారికి ఆత్మస్థైర్యం, నిర్భయత లభిస్తాయి. వజ్రముప్రమాణంగా అమ్మవారు భక్తులలో ధైర్యాన్ని, నమ్మకాన్ని నింపుతారు.హోమ కార్యక్రమ విశిష్టత వజ్ర వారాహి అవతారానంతరం జరిగే హోమం ద్వారా భద్రత, శాంతి, సంపదలు అనుగ్రహింపబడతాయి. ఇది దేవీ శక్తిని ఆహ్వానించే మహత్తర క్రతువుగా భావించబడుతుంది.శక్తి భక్తి సమన్వయానికి ప్రతీక వజ్ర వారాహి అమ్మవారి ఆరాధన భక్తులలో నమ్మకాన్ని పెంపొందిస్తుంది. ఈ రోజున అమ్మవారి దర్శనం కోరికలు నెరవేర్చే శుభయోగంగా భావించబడుతుంది.ఇవన్నీ కలిపి, ఈ ఆరవ రోజు అమ్మవారి వజ్ర రూప దర్శనం భక్తులకు దివ్యానుభూతిని కలిగిస్తుందని విశ్వసించబడుతుందనీ భక్తుల నమ్మకం అని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొన్నా రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ‘శ్రీ మఠానికి విరాళాలు సేకరించే బాధ్యత ఏ సంస్థకూ అప్పగించలేదు



’మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి విరాళాలు సేకరించే బాధ్యతను ఏ సంస్థకు గానీ, ఏ వ్యక్తికి గానీ అప్పగించలేదని మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. బెంగళూరు మైసూరు హైవేలో స్వామివారి 253 అడుగుల విగ్రహ నిర్మాణానికి సురేశ్ అనే ఓ భక్తుడి దగ్గర రూ.1.15 లక్షలు విరాళంగా సేకరించినట్లు నగదు ఇచ్చిన భక్తుడు మఠం అధికారులకు ఫిర్యాదు చేశాడని, కాబట్టి భక్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్సై



మంత్రాలయం(విజయ సారథి):విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంత్రాలయం ఎస్సై శివాంజల్ హెచ్చరించారు. రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే ఎదుర్కోవాల్సిన చట్టాల గురించి వివరించారు. విద్యార్థులు చక్కటి వాతావరణంలో చదువుకుని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.

## మంచాలమ్మకు పుష్పాలంకరణ



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం గ్రామదేవత శ్రీ మంచాలమ్మకు బుధవారం విశేష పుష్పాలంకరణ చేశారు. అంతకుముందు అమ్మవారికి ఆలయ అర్చకులు పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. అనంతరం వెండి కవచాలు, పట్టు చీరతో అలంకరించారు. అమ్మవారికి విశేష కుంకుమార్చన నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. భక్తులు మంచాలమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## మా ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారు..

రాష్ట్ర మంత్రి టి.జి భరత్
బుధవారపేటలో సుపరిపాలనలో తొలి అడుగు
కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్
ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన మంచిని
వివరించిన మంత్రి టి.జి భరత్



కర్నూలు(విజయ సారథి):తమ ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. ఏడాది కాలంలో మీకు ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగారు. అనంతరం మంత్రితో స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు తమకు అందుతున్నాయని బదులిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలు తమకు వర్తించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వార్డులో పేరుకుపోయిన సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి టి.జి భరత్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. వార్డు మొత్తం తిరిగిన తర్వాత చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి తెచ్చారని.. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ ఇస్తున్నామని, తల్లికి వందనం, అన్నా క్యాంటిన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాలని వారికి హితవు పలికారు. లేదంటే ఇప్పుడిచ్చిన తీర్పు కూడా రాబోయే రోజుల్లో దక్కదన్నారు.

## ఏ రాష్ట్రంలో అభివృద్ధి చెందని విధంగా రాష్ట్రంలో ఎయిర్పోర్ట్స్అభివృద్ధి

కర్నూలు విమానాశ్రయం నుండి కర్నూలు
విజయవాడ విమాన సర్వీస్ లు ప్రారంభం
వారం లో 3 రోజుల పాటు విమాన సర్వీస్ లు
కర్నూలు జిల్లా ప్రజలు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలి
కర్నూలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటాం
కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



కర్నూలు(విజయ సారథి):ఏ రాష్ట్రంలో అభివృద్ధి చెందని విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎయిర్పోర్ట్స్ ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.బుధవారం కర్నూలు ఎయిర్పోర్ట్ లో కర్నూలు నుండి విజయవాడ విమాన సర్వీస్ లను కేంద్ర విమానయాన శాఖ మంత్రి ఢిల్లీ నుండి కింజరాపు రామ్మోహన్ నాయుడు వర్చువల్ గా ప్రారంభించారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుండి రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ , రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కర్నూలుకి సంబంధించి విజయవాడ కి కనెక్టివిటీ ఇవ్వడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. విజయవాడ - కర్నూలు ఫ్లైట్ ఎప్పుడు వేస్తారని ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న అందరు ప్రజాప్రతినిధులు అడుగుతూనే ఉన్నారన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలకు, అనంతపురం జిల్లాకు ఈ కనెక్టివిటీ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు కొత్త ఎయిర్పోర్ట్ లను అభివృద్ధి చేయడం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టారన్నారు.ఏ రాష్ట్రంలో ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి చెందని విధంగా అభివృద్ధి చేయాలని, ఒక లాజిస్టిక్స్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ని తయారు చేయాలని, సీఎం ఎంతో పట్టుదలతో ఉన్నారన్నారు.విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ఇప్పుడు కర్నూలు, అలాగే కడపలో ప్రతి ఒక్క ఎయిర్పోర్ట్లో గతంలో కంటే ఈ సంవత్సరం కాలంలో అదనంగా ఫ్లైట్ సర్వీస్ లు స్టార్ట్ చేసి సుమారు 15% ఎడిషనల్ కెపాసిటీని మన రాష్ట్రం నుండి పెంచామన్నారు.అదే విధంగా సివిల్ ఏవియేషన్ లో భోగాపురం, నెల్లూరు, అనంతపూర్, కుప్పం ఇలా రకరకాల ప్రాంతాల్లో కొత్త ఎయిర్పోర్ట్ లు స్టార్ట్ చేయడానికి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ముందుకు నడిపించడం జరుగుతుందన్నారు.అదే విధంగా కర్నూలు ఎయిర్పోర్ట్ ను డెవలప్ చేయాలని సీఎం గారు కూడా ఎప్పటికప్పుడు మాకు సలహాలు ఇవ్వడం జరుగుతోందన్నారు.ప్రస్తుతం ఈ సర్వీస్ 3 రోజులు నడిచేలా ప్రారంభించామని, అతి త్వరలో. 7 రోజులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి అదనపు కనెక్టివిటీ లు ఇచ్చేందుకు కూడా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ శరవేగంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. కర్నూలు నుండి అనంతపురం వరకు 5 ముఖ్యమైన ఇండస్ట్రియల్ రంగాలఅభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు.ముఖ్యంగా ఓర్వకల్లు నోడ్ లో డ్రోన్ హబ్ ను తయారు చేయాలని, ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, డిఫెన్స్ తదితర ఇండస్ట్రియల్ సెక్టార్ ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కర్నూలు ప్రాంతం అభివృద్ధి చెందడంలో ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కీలక పాత్ర పోసిస్తుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాగే కర్నూలు ఎయిర్పోర్ట్లో నైట్ ల్యాండింగ్ చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కర్నూలు జిల్లా ప్రజలు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకొని 100% ఆక్యుపెన్సీ ఉండే విధంగా సహకరించాలని, ఎయిర్ పోర్ట్ సేవలను ప్రోత్సహించాలని కేంద్రమంత్రి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు - విజయవాడ ఫ్లైట్ ను ప్రారంభించిన ఇండిగో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.. తాను కట్టించిన ఎయిర్పోర్ట్ లో ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.అదేవిధంగా ఇంకా పలు ప్రాంతాలలకు ఫ్లైట్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపుతామని, వాటిని ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రిని కోరారు.అదేవిధంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో నైట్ ల్యాండింగ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ హబ్ గా మారుతున్నందున రాబోయే కాలంలో ఇది చాలా అవసరమని తెలిపారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుండి ప్రతిరోజు ఫ్లైట్లు తిరిగే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని, ఉదయం ఏడు గంటలకు ఇక్కడ ఎయిర్ పోర్ట్ నుంచి విజయవాడకు వెళ్లే విధంగా, అదేవిధంగా విజయవాడ నుంచి సాయంత్రం ఐదు గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కు వచ్చే విధంగా ఫ్లైట్ టైమింగ్స్ మార్చాలని మంత్రి కేంద్ర మంత్రిని కోరారు.రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు - విజయవాడ ఫ్లైట్ సర్వీసులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి వల్ల ఇది సాధ్యమైందని తెలిపారు.. ఈ సర్వీసులను ప్రారంభించడం పట్ల అనంతపురం, కర్నూలు జిల్లాల ప్రజలు సంతోషపడుతున్నారని తెలిపారు.. అదే విధంగా కర్నూలు ఎయిర్పోర్టులో నైట్ ల్యాండింగ్ ఏర్పాటుకు కూడా కృషిచేయాలని మంత్రి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు..ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్ ఉండడం వల్ల చాలామంది పారిశ్రామికవేత్తలు తరచుగా ప్రయాణించవలసిన అవసరం ఉంటుందని, అందువల్ల కర్నూలు ఎయిర్పోర్ట్ లో నైట్ లాండింగ్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇదే రోజు ఓర్వకల్లు విమానాశ్రయం నుండి విజయవాడకు కొత్త విమాన సర్వీసు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక సంవత్సరం లోనే ఇది సాధించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే మరింత అభివృద్ధితో ఈ విమానాశ్రయం రూపు రేఖలు మార్చాలని, శ్రీ నైట్ ల్యాండింగ్ సౌకర్యం కూడా కల్పించాలని పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రి ని కోరారు.నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ కర్నూలు నుండి విజయవాడ కు విమాన సర్వీసులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు..అలాగే ఎయిర్పోర్ట్ మరింత అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని, నైట్ ల్యాండింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.కర్నూలు ఎయిర్ పోర్ట్ కు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎయిర్పోర్ట్ గా పేరును అధికారికంగా ప్రకటించేలా ఎంపీ కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేశారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కర్నూలు విజయవాడ విమాన సర్వీసులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి కృషి వల్లే ఈ ప్రాంతము ఇండస్ట్రియల్ హబ్ గా రూపొందిందని, కర్నూలు ఎయిర్పోర్ట్ ఏర్పాటు అయిందని ఎమ్మెల్యే తెలిపారు. విజయవాడ వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని, ఈ సర్వీసులను ప్రారంభించడం వల్ల పారిశ్రామికవేత్తలకు, ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు చాలా ఉపయోగముంటుందని ఎమ్మెల్యే తెలిపారు.ముందుగా కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, కర్నూలు విజయవాడ ఇండిగో విమాన సర్వీస్ లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భీమప్ప పూజారి అనే ప్యాసింజర్ కి మొదటి బోర్డింగ్ టికెట్ ను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ అందచేశారు. కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, ఇండిగో కంపెనీ రీజినల్ హెడ్ ఆఫ్ సెక్యూరిటీ జిబు జాన్, అసిస్టెంట్ మేనేజర్, కౌశల్, రీజినల్ మేనేజర్, ప్రశాంత్ , రీజినల్ మేనేజర్ సేఫ్టీ జాక్సన్ జార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్నవ్యవసాయ శాఖ అధికారిజోకా అమృత కు సన్మానం

.కాకినాడ(విజయ సారథి):మండల వ్యవసాయ శాఖ అధికారిని జోకా అమృత రైతులకు అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు రైతులు, ప్రశంసించారు.కిర్లంపూడి మండల వ్యవసాయ శాఖ అధికారిణిగా గత 6 సంవత్సరాలుగా రైతులకు తనదైన శైలిలో సేవలందించి ప్రత్తిపాడు మండలం వ్యవసాయ శాఖ అధికారిణిగా బదిలీపై వెళుతున్న సందర్బంగా కిర్లంపూడి మండల రైతులు, ఎరువుల షాపుడీలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు పలువురు రైతులు పాల్గొని అమృత రైతులకు అందించిన సేవలను కొనియాడారు.అనంతరం బదిలీపై వెళుతున్న జోకా అమృతను, కొత్తగాకిర్లంపూడి ఏఓ గా బాధ్యతలు చేపట్టిన నాగం సుధా మాధురి, ఏ ఎస్ ఓ, వెంకటేష్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కంపరపు నాగేశ్వరావు,గుడాల రాంబాబు, కుర్ల చినబాబు, కాళ్ళ వెంకటేష్,ఆళ్ల నానాజీ,ఆళ్ల బాబులు,నైదాన రవి, దొడ్డా అప్పారావు, కిర్లంపూడి మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధా మాధురి, ఏఎస్ఓ వెంకటేష్, బదిలీ వెళుతున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు తదితరులుపాల్గొన్నారు.ఖ



## మహిళ ఆచూకీ లభ్యం.. రాయచూరు పోలీసులకు అప్పగింత.



మంత్రాలయం(విజయ సారథి):కర్ణాటక రాష్ట్రం రాయచూరుకు చెందిన శివమ్మ అనే మహిళ కుటుంబ కలహాలతో ఇంట్లో చెప్పకుండా తన పిల్లలతో పాటు మంత్రాలయానికి వచ్చింది. రాయచూరు పోలీసులు మంత్రాలయం పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించారు. దీంతో ఎస్సై శివాంజల్ వెంటనే తన సిబ్బందిని అప్రమత్తం చేసి శివమ్మను ఆచూకీని కనుగొన్నారు. అనంతరం ఆమెను రాయచూరు పోలీసులకు అప్పగించారు.

## చెన్నై నుంచి విశాఖ పోర్ట్ టెర్మినల్ కు చేరుకున్న కార్డెలియా క్రూయిజ్ పర్యాటక షిప్.




విశాఖపట్నం(విజయ సారథి):బుధవారం సాయంత్రం విశాఖ నుంచి పుదుచ్చేరి వెళ్లనున్న క్రూయిజ్ సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో కలిసి కార్డెలియా క్రూయిజ్ షిప్ వద్ద బృంద చిత్రం దిగిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే



బి. మఠం/కడప(విజయ సారథి):బి.మఠం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలురు) తరగతి గదుల ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీఈజి అశోక్ కుమార్,మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్.సహపంక్తి భోజనం చేస్తూ విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు.గురుకుల పాఠశాలలో సరైన సమయానికి టిఫిన్, భోజనం అందజేస్తున్నారా? రుచిగా అందిస్తున్నారా? వారానికి రెండుసార్లు ఇచ్చే చికెన్ తగినంతగా ఇస్తున్నారా లేదా? వసతి గృహంలో బెడ్ షీట్స్ అందించారా లేదా అనే విద్యార్థులను కలెక్టర్ అడగగా విద్యార్థులు మేము అడిగినంతా అన్నం పెడతారని, కూరలు రుచికరంగా ఉంటాయని, బెడ్ షీట్స్ అందించారని ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వీరేష్ అనే విద్యార్థి కలెక్టర్ తో మాట్లాడుతూ.మాది కర్నూలు జిల్లా కోడుమూరు మండలం కృష్ణాపురం గ్రామమని మా తల్లిదండ్రులు ఇటుక పనికి వెళ్తారని,తాను 9వ తరగతి చదువు తున్నానని, పెద్దయ్యాక మాథ్స్ టీచర్ అవుతానని కలెక్టర్ కి తెలుపగా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ బాగా చదువుకొని నువ్వు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు.



## బొడ్డేపల్లి రాజగోపాల్ రావు వంశధార ప్రాజెక్టు ఎడమ కాలువలు ద్వారా సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



.పాతపట్నం(విజయ సారథి):పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం గొట్ట గ్రామం వద్దనున్న బొడ్డేపల్లి రాజగోపాల్ రావు వంశధార ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 1,48,200 ఎకరాలకు సాగునీరు విడుదల చేసిన నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవింద. తదన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కలెక్టర్ కి వంశధార ప్రాజెక్టు నిర్వహణ పూర్తిగా లేదని ఈ ప్రాజెక్టును టూరిజం ప్రదేశంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,ఆర్డిఓ కృష్ణమూర్తి, జిల్లా అధికారులు మరియు నియోజకవర్గ అధికారులు, రైతులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ భక్తురాలికి అందజేత



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన కర్ణాటకకు చెందిన భక్తురాలు లలిత తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. ఎస్సై శివాంజల్‌కు బాధితురాలు ఫిర్యాదు చేశారు. వెంటనే ఐఎంఈఐ నంబర్, సెల్ నంబర్ ఆధారంగా ట్రేస్ అవుట్ చేసి ఫోన్ ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. అనంతరం భక్తురాలికి అందించారు.

# డాక్టర్ రాయసం సురేంద్ర కుమార్ మాజీ డైరెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ మరియు అడ్వకేట్ కర్నూలు



సర్వ సమానత్వము పాటించడం పౌరులందరికీ సమాన అవకాశాలను అందజేయడం భారత రాజ్యాంగం ప్రధాన లక్ష్యంప్రభుత్వము పౌరుల పట్ల తన బాధ్యతలను నెరవేర్చటంలో సర్వసమానత పాటించాలి అదేవిధంగా సమాన అవకాశాలు పౌరులందరికీ అందుబాటులోకి తెచ్చే దిశలో పటిష్టమైన న్యాయవ్యవస్థను భారత రాజ్యాంగం ఏర్పరచింది దేశంలో నివసించే ఏ పౌరుడైన తన హక్కుల సాధనకై న్యాయస్థానాలను ఆశ్రయించగలగడం ఒక ప్రాథమిక హక్కు ఈ న్యాయ ప్రక్రియను ఏ పౌరుడికి నిరాకరించడం జరగరాదు అందువల్ల ఈ న్యాయ ప్రక్రియ ద్వారా తమ హక్కులను పౌరులు సాధించుకునేందుకు ఉచిత న్యాయ సహాయము పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది ఈ దిశలో ఆర్థిక అసమానతలు గాని సామాజిక వ్యత్యాసాలు గాని అడ్డు రాకూడదు. రాజ్యాంగ నిర్మాతల ఈ ఉదాత్త ఆశయాల మేరకు భారత పార్లమెంటు 1987లో న్యాయ సేవాధికార చట్టం రూపొందించి పటిష్టంగా అమలు చేస్తుందిఈ చట్టంలోని 12వ సెక్షన్ ప్రకారము ఉచిత న్యాయ సహాయము ఈ క్రింది వర్గాల ప్రజలకు అందజేయబడుతుంది 1. షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల వారికి2. 25వ అధికరణలో సూచించినట్లుగా అక్రమ మానవ రవాణా బాధితులు మరియు బేగారులు3. మహిళ మరియు బాలబాలికలు4. అంగవైకల్యం కలిగిన వ్యక్తులు 5. పెద్ద ఎత్తున జరిగిన వినాశాలు మతకల్లోలాలు కుల సంఘర్షణలు వరదలు కరువు కాటకాలు భూకంపాలు మరియు పారిశ్రామిక దుర్ఘటనలో బాధితులు6. పారిశ్రామిక కార్మికులు 7. రక్షణ గృహము అనాథ గృహము బాలల గృహము మానసిక చికిత్సలయము లేదా వైద్యశాల వంటి సంస్థలలో ఆశ్రయము పొందుతున్న వ్యక్తులు 8. సంవత్సరానికి లక్ష రూపాయలు ఆదాయమునుంచని వ్యక్తులు ఎవరైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వివిధ రకాల కేసులను వాదించడంలో నిపుణులైన న్యాయవాదుల జాబితాను తయారుచేసి వారి సేవలకు గాను అవసరమైన ఖర్చులను రుసుమును న్యాయ సేవా నిధి నుండి చెల్లిస్తుంది. సుప్రీం కోర్ట్ హైకోర్టులలో కేసులను దాఖలు చేయడానికి లేదా తమకు వ్యతిరేకంగా దాఖలైన కేసులలో తమ వాదన వినిపించుకోవడానికి అర్హత గల వ్యక్తులు ఆయా కోర్టుల పరిధిలోని న్యాయ సేవ కమిటీల నుండి ఈ ఉచిత న్యాయ సహాయము పొందవచ్చు అర్హులైన వ్యక్తులు న్యాయ సహాయం కొరకు ఆయా న్యాయ సేవ అధికార సంస్థను గాని కమిటీలు గాని నేరుగా సంప్రదించి న్యాయ సహాయము పొందవచ్చును. అలాగే న్యాయ విజ్ఞానము అందించే దిశలో న్యాయ సహాయ కార్యక్రమాలు కూడా న్యాయ సేవాధికార సంస్థలు పని చేస్తా ఉన్నాయి ఆంధ్రప్రదేశ్లో న్యాయ సేవాధికార సంస్థ గ్రామీణ ప్రాంతాలలోని రైతులు మహిళల వంటి అసహాయులకు తమ హక్కులను బాధ్యతలను వివరించి చైతన్యవంతులను చేసేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది న్యాయవిజ్ఞాన చైతన్య సదస్వరము మారుమూల ప్రాంతాలలో నిర్వహించడమే కాక ప్రత్యామ్నాయ న్యాయ సహాయకులు విద్యార్థులు యువకులను చైతన్యపరిచి వీరు ద్వారా మారుమూల గ్రామాలలో ఉన్న అనేకమంది నిరక్షరాశులకు ఈ న్యాయవిజ్ఞానాన్ని అందజేస్తుంది అంతేకాక పాఠశాలల్లోనూ కళాశాలలోనూ వివిధ రకాలైన సదస్సులను నిర్వహించి ఈ న్యాయవిజ్ఞాన్ని అందజేయడం జరుగుతుంది. అలాగే లోక్ అదాలత్ మరియు శాశ్వత లోక్ అదాలతో అనేక సహాయ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది ప్రతి తగాదా కేవలము న్యాయస్థానాల ద్వారానే పరిష్కారం కావాలంటే చాలా సమయం పడుతుంది పైగా ఇది ఖర్చుతో కూడిన పని అత్యధిక జనాభా గల మన భారతదేశంలో పౌరులు కోర్టు వాయిద్యాలతో నష్టపోతున్నారు ప్రస్తుతము దేశంలోనే కోర్టులలో ఉన్న అనేక సివిల్ క్రిమినల్ తగాదాలను మధ్యవర్తిత్వము మరియు పరస్పర సంప్రదింపుల వంటి ప్రక్రియ లో సులువుగా సామరస్యంగా ఎలాంటి ఖర్చు లేకుండా పరిష్కరించే అవకాశం ఉంది అందులో భాగంగా ఏర్పడ్డ న్యాయవ్యవస్థలే లోక్ అదాలత్ మరియు శాశ్వత లోక్ అదాలత్. లోక్ అదాలత్లు రాజీవ్ దిశగా పరిష్కరిస్తాయి కోర్టు ఆవరణలో నిర్వహించబడే లోక్ అదాలత్ లో ఆయా కోర్టుల పరిధిలో ఉన్న కేసులను పరిష్కరించడం జరుగుతుంది. ఈ కోర్టులలో కేసులు పెండింగ్లో ఉన్న కచ్చి దారులు తమ వివాదాన్ని లోక్ అదాలకు నివేదించవలసిందిగా ఒక దరఖాస్తును దాఖలు చేయవలసి ఉంటుంది. న్యాయ సేవాధికార సంస్థ చట్టం కింద శాశ్వత లోక్ అదాలకులను ఏర్పరిచి వీటి ద్వారా ప్రజాసంబంధ సౌకర్యాల వివాదాలను రాజీ చేసి పరిష్కరించడం జరుగుతుంది. 1. వాయు మార్గము జల మార్గము మరియు రహదారుల ద్వారా ప్రయాణికులను సరుకులను రవాణా చేసే సేవల సౌకర్యాలు. 2. పంతి తపాలా టెలిఫోన్ సేవలు. 3. విద్యుత్ శక్తి నీరు ప్రజలకు సరఫరా చేసే సంస్థలు. 4. ప్రజారక్షణ మరియు పారిశుద్ధ్యము. 5. వైద్యశాలలు చికిత్సలయంలో అందించే ఆరోగ్య సేవలు. 6. జీవిత బీమా సేవలు. 7. బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలు. 8. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం. శాశ్వత లోక అదాలకు కూడా సామరస్య పరిష్కారాన్ని సూచించే విధంగా ఉంటుంది. అయితే ఉభయ పార్టీలు ఏకాభిప్రాయానికి రాకపోతే శాశ్వత లోక్ అదాలత్ కేసులోని పూర్వపరాలను సమీక్షించి విచారణ చేసి తీర్పు చెబుతుంది ఈ తీర్పుపై అప్పిలు ఉండదు ఈ తీర్పుకు ఉభయ పార్టీలు బద్ధులై ఉండాలి.

# విశాఖలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా టూరిజం ప్రాజెక్టులు

**భవిష్యత్తు అవసరాల దృష్ట్యా స్టార్ రేటింగ్ కలిగిన 10 వేల రూములు అందుబాటులోకి రావాలి**

**విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల అధికారులతో సమీక్షించిన స్పెషల్ సీఎస్ అజయ్ జైన్**




విశాఖపట్టణం(విజయ సారథి): అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్టణంలో టూరిజం ప్రాజెక్టుల రూపకల్పన జరగాలని, భవిష్యత్తులో నిర్వహించబోయే ప్రతిష్టాత్మక కార్యక్రమాల నిమిత్తం స్టార్ రేటింగ్ కలిగిన 10 వేల రూములు అందుబాటులోకి రావాల్సి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆయన విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల అధికారులతో స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తొలుత ఉమ్మడి జిల్లాల్లో చేపట్టబోయే టూరిజం ప్రాజెక్టులపై సమీక్షించి తగిన సూచనలు చేశారు. విజయనగరం జిల్లా భోగాపురం మండల పరిధిలో నిర్మించబోయే ఒబెరాయ్ హోటల్, విశాఖపట్టణం జిల్లా భీమిలి మండల పరిధిలోని అన్నవరంలో నిర్మించబోయే మై ఫెయిర్స్ హోటల్ నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని, నిర్ణీత సమయంలోగా ఆయా కంపెనీలకు భూమిని అందజేయాలని ఉమ్మడి జిల్లాల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కనెక్టింగ్ రోడ్లను వేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. గోస్తనీ నది నుంచి పైప్ లైన్ల ద్వారా ఆయా హోటళ్ల తాగునీటి అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూసేకరణ ప్రక్రియ, ఇతర సాంకేతిక అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇతర అంశాల్లో ఆయా కంపెనీల యాజమాన్యాలకు నిబంధనలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల అధికారులు పూర్తి సహాయ, సహకారాలు అందించాలని సూచించారు.అనంతరం విశాఖపట్టణం జిల్లాలో చేపట్టబోయే టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక శాఖ పరిధిలో ఉన్న భూముల క్రమబద్ధీకరణ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తులో వినూత్న రీతిలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రాజెక్టులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోకి వచ్చే పర్యాటకులకు స్థానిక టూరిస్ట్ స్పాట్లు తెలిసేలా విరివిగా హోర్డింగ్లు పెట్టాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, క్రూయిజ్, ఇతర విభిన్న టూరిజం ప్రాజెక్టుల గురించి అందరికీ అవగాహన కలిగే అధికార యంత్రాంగం వినూత్న రీతిలో చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. పర్యాటకుల సంఖ్య పెరిగేలా, స్థానికంగా ఎక్కువ రోజులు గడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. హోటళ్లలో ఆక్యుపెన్సీ పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమీక్షలో భాగంగా ఆర్కె బీచ్, రుషికొండ, మధురువాడ, భీమిలి, కాపులుప్పాడ, దబ్బంద, యెండాడ, యారాడ తదితర ప్రాంతాల్లో చేపట్టబోయే ప్రాజెక్టులపై, భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పెషల్ సీఎస్ కు వివరించారు.సమావేశంలో విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ తో పాటు, వీఎంఆర్డీఏ కమిషనర్ కె. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ కె. మయూర్ అశోక్, విజయనగరం జేసీ

సేతుమాధవన్, ఒబెరాయ్, మై ఫెయిర్స్ హోటళ్ల ప్రతినిధులు శంకర్, మనోజ్, విజయనగరం ఆర్డీవో కీర్తి, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, టూరిజం ఆర్డీ జగదీశ్, టూరిజం అధికారిణి మాధవి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్యాంబాబు, వివిధ విభాగాల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

**:ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 80% హామీలను నేరవెర్చాం**

**మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల(విజయ సారథి):నంద్యాల సీఎం నారా చంద్రబాబునాయుడు, విద్య మరియు ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ బుధవారం దీంట్లోనే నంద్యాల 24 వ వార్డు టిడిపి ఇంచార్జ్ సాయిరామ్ రాయల్ , జ్యోతి రాయల్ సాయిబాబా నగర్ నందు ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు . ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు . తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత బోర్‌వెల్లు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, పిహెచ్సిలో మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం , స్కూళ్ల ఆధునికీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు . రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు . సంవత్సరాల కాలంలో నంద్యాలలో నియోజకవర్గంలో రోడ్లు , కాలువలు , మంచినీటి వసతి లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు . రానున్న నాలుగు సంవత్సరాల్లో భారీగా నిధులు తెచ్చే విధంగా ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నామన్నారు . ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే నాలుగేళ్లు అభివృద్ధి పథంలో తిరుగులేని ప్రయాణం చేస్తామని తెలిపారు . ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ అభివృద్ధే గమ్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శివశంకర్ యాదవ్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , అజ్మీర్ , స్వామి నాయక్ , మంజుల సుబ్బరాయుడు , శ్రీదేవి , నాగార్జున , తోట చిన్న సుబ్బయ్య , జయ ప్రకాష్ , బ్యాంకు తిమ్మయ్య , జనార్ధన్ గౌడ్ , సుంకన్న , లాయర్ బాబు , కోమలి మధు , నాగరత్నమ్మ , విజయ గౌరీ , భారతి , జ్యోష్న ,రవికుమార్, బూతు ఇంచార్జ జాకీర్ హుస్సేన్, కరిష్మా భాను, కృష్ణవేణి, జయలక్ష్మి, అరుణ్ రషీద్, పాములేటి, రాధిక, పయలాల మధు, ఆటో మా భాష, ఉప్పరి పేట మా భాష, షేక్ కరీ మొగల్ కమాన్ తదితరులు పాల్గొన్నారు

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com